


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 17-07-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 257 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ఆస్ట్రేలియా పెట్టుబడులకు అనువైనది ఆంధ్రప్రదేశ్

### ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఏపీ అగ్రస్థానం

### విశాఖ వేదికగా పశ్చిమ ఆస్ట్రేలియా, ఆంధ్రప్రదేశ్ పరస్పర సహకార సదస్సు

### 43, 866 కోట్ల యుపాయల మేర పెట్టుబడుల ఒప్పందాలు







విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భౌగోళికంగా, సాంకేతికంగా, వాణిజ్యపరంగా అత్యంత శక్తివంతమైన ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఐ. టి శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు చెన్నై, బెంగుళూరు లలో వివిధ రంగాలు తరువాయి 2లో..



## రాజకీయంగా ఎదుర్కోలేక
## తప్పుడు ప్రచారాలు

- నా బంధువుల కంపెనీలన్నీ నావే అయితే.. హెరిటేజ్ కూడా నాదే
- లిమిట్స్ దాటితే చూస్తూ ఊరుకోం..
- చంద్రబాబు, లోకేష్‌లకు విజయ సాయిరెడ్డి వార్నింగ్



తాడేపల్లి (విజయభాను న్యూస్) : రాజకీయంగా ఎదుర్కోలేక, బాబు, లోకేష్ లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి మండిపడ్డారు. విజయ సాయిరెడ్డి శనివారం ఉదయం తాడేపల్లి క్యాంప్ కార్యల యంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. అడాన్ కంపెనీలో శ్రీనివాస్ అనే వ్యక్తి డైరెక్టర్‌గా ఉన్నాడని, అతడు సంవత్సర కాలం కింద కాకినాడ ఎస్ఈజెడ్ కంపెనీలో కూడా డైరెక్టర్‌గా ఉన్నాడని, శ్రీనివాస్ కామన్ డైరెక్టర్ కాబట్టి షేర్ హోల్డ్‌తో నిమిత్తం లేకుండా విజయసాయి రెడ్డి అల్లుడు కంపెనీకి చెందినవాడు. ఇవన్నీ విజయసాయిరెడ్డి కంపెనీలే అన్నట్టుగా తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారం చేస్తుంది. దీన్ని అవకాశంగా తీసుకుని కోతికి కొబ్బరి చిప్ప దొరికితే ఎలా ప్రవర్తిస్తుందో.. అలా చంద్రబాబు నాయుడు, ఆయన కొడుకు లోకేష్ నాయుడు, ఎల్లో మీడియాను అడ్డంపెట్టుకుని అడాన్ కంపెనీతో సంబంధాలు ఉన్నాయంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. కార్పొరేట్ రంగంలో చంద్రబాబుకు ఉన్న చరిత్ర మరెవ్వరికీ లేదు. వేలకోట్ల రూపాయిలు బ్యాంకులకు ఎగ్గొట్టి సీబీఐ, ఈడీ కేసుల్లో ఉన్న కార్వీ ప్రమోటర్స్ ఎవరు? వీళ్ళెవరో చంద్రబాబుకు, లోకేష్ నాయుడుకు బాగా తెలుసు. వాళ్లు చంద్రబాబు పార్టనర్స్ కాదా?. కార్వీ ప్రమోటర్స్ తో కలిసి నారా ఫ్యామిలీ మెగా బిడ్ ఫైనాన్స్ సంస్థను ఏర్పాటు చేయలేదా అని సూటిగా ప్రశ్నిస్తున్నా మీ కంపెనీలో డైరెక్టరుగా ఉన్న విష్ణు తరువాయి 2లో..

## ప్రాణనష్టం ఉండకూడదు

### గోదావరి వరదలపై సమీక్ష.. సీఎం జగన్ కీలక ఆదేశాలు..



అమరావతి (విజయభాను న్యూస్) : గోదావరి వరదలు, సహాయ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. శనివారం ఉదయం అధికారులతో మాట్లాడిన సీఎం.. గోదావరి వరద ప్రవాహం, తాజా పరిస్థితిపై ఆరా తీశారు. సురక్షిత ప్రాంతాలకు తరలింపుపై సీఎంకు అధికారులు వివరాలందించారు. ఎక్కడా కూడా ప్రాణనష్టం ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. అవసరమైనంత మేర సహాయక బృందాలను వినియోగించుకోవాలన్నారు.

మరో 24 గంటలపాటు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు. సహాయ శిబిరాల ఏర్పాటు, సౌకర్యాల కల్పనలో తగిన చర్యలు తీసుకోవాలని, సేవలు నాణ్యంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. వరద బాధిత కుటుంబాలకు రేషన్ పంపిణీ చేయాలని, యుద్ధ ప్రాతిపదికన అన్నికుటుంబాలకు చేర్చాలన్నారు. ప్రతి కుటుంబానికీ 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ బంగాళా దుంపలు, కిలో పామాయిల్, కేజీ ఉల్లిపాయలు అందించాలన్నారు. అలాగే ప్రతి కుటుంబానికి రూ.2 వేలు లేదా వ్యక్తికి రూ.వేయి చొప్పున శిబిరాలు విడిచి వెళ్లేలోగానే పంపిణీ చేయాలని సీఎం తెలిపారు. ఈ పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని.. ప్రతి గంటకూ వరద పరిస్థితిపై తనకు నివేదించాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

**వరద ఎఫెక్ట్.. మునిగిపోయిన అన్నంపల్లి అక్విడెక్ట్ బ్రిడ్జ్**

భారీ వర్షాల నేపథ్యంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్‌కు వరద పోటెత్తింది. వరద నీరు మూడో ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తోంది. దీంతో, 24 లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి విడుదలవుతోంది. 20.6 అడుగులకు నీటిమట్టం చేరింది. 23.94 లక్షల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోగా కొనసాగుతోంది.

గోదావరి ఉప నదులు గౌతమి, వశిష్ట, వృద్ధ గౌతమి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో స్టేట్ కంట్రోల్ రూమ్ నుంచి అధికారులు పరిస్థితులను పరీక్షిస్తున్నారు. మరోవైపు.. కోనసీమ జిల్లాలో గోదావరి మహోగ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో అన్నంపల్లి అక్విడెక్ట్ వద్ద ప్రమాదకర పరిస్థితి నెలకొంది. వరద ప్రవాహానికి అక్విడెక్ట్ బ్రిడ్జి మునిగిపోయింది. కాగా, అన్నంపల్లి అక్విడెక్ట్ వద్ద కుడిగట్టు బలహీనంగా ఉంది. ఈ క్రమంలో అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.

## విశాఖలో సీబీఐకి చిక్కిన అవినీతి మొక్క.. రూ.1.86కోట్ల నగదు స్వాధీనం

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : విశాఖపరిధిలో కేంద్ర వ్యవసాయశాఖలో మొక్కల సంరక్షణ అధికారిగా పనిచేస్తున్న ఆర్.పదంసింగ్‌ను సీబీఐ అరెస్టు చేసింది. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల కోసం ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు లంచాలు దండుకున్నారనే విశ్వసనీయ సమాచారంతో సీబీఐ నిఘా పెట్టింది. ఈక్రమంలో పదంసింగ్ విశాఖలోని కార్యాలయంలోనే రూ.6వేలు లంచం తీసుకుంటుండగా.. సీబీఐ పట్టుకుంది. విశాఖ, కాకినాడతో పాటు ఉత్తరాఖండ్‌లోని రూర్కీలోనూ అధికారులు సోదాలు చేశారు. తనిఖీల్లో రూ.1.86కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. పదంసింగ్‌తో పాటు మరో ముగ్గురిని సీబీఐ అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచింది.




## రాష్ట్రంలో మార్పు రావాలి అంటే గోదావరి జిల్లాలతోనే సాధ్యం

### జనసేన అధినేత పవన్ కల్యాణ్

మండపేట: తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు చైతన్యవంతమైనవని రాష్ట్రంలో మార్పు రావాలంటే గోదావరి జిల్లాలతోనే సాధ్యమవుతుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన కౌలు రైతు భరోసాయాత్రలో భాగంగా.. కోనసీమ జిల్లా మండపేటలో ఆత్మహత్య చేసుకున్న 52 మంది కౌలు రైతుల కుటుంబాలకు పవన్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే శక్తి గోదావరి జిల్లాలకు ఉందన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత జనసేన జెండా ఎగరడం ఖాయమని, ఎవరివైపు నిలబడతారో నిర్ణయించుకోవాలని ఆ ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంలో లేకపోయినా కౌలురైతులకు సాయం చేస్తున్నామన్నారు. ఇప్పటికే కౌలురైతుల కుటుంబాలకు రూ.కోట్లు సాయం చేశామని తెలిపారు. జేబులో తరువాయి 2లో..



# ఆస్ట్రేలియా పెట్టుబడులకు అనువైనది ఆంధ్రప్రదేశ్




ఆంధ్రప్రదేశ్ లో సుశిక్షుతులైన యువకులు ఉన్నారని, వివిధ రంగాల్లో నిపుణులకు ఇక్కడ కొరత లేదని అమర్ నాథ్ చెప్పారు. ఐటి రంగంలో పెట్టుబడులకు ఇక్కడ మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. పరిశ్రమల స్థాపనకు కావాల్సిన భూములు సిద్ధంగా ఉన్నాయిని అయిన వెల్లడించారు. విశాఖపటం పర్యాటకంగా అభివృద్ధి చెండిందని, సినిమాల చిత్రికరణకు అందమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయని, ఆస్ట్రేలియా సినీ పరిశ్రమ ఇక్కడ సినిమా చిత్రీకరణ చేసుకోడానికి ముందుకు రావాలని మంత్రి అమరనాథ్ విజ్ఞప్తి చేశారు. పశ్చిమ ఆస్ట్రేలియా డిప్యూటీ ప్రైమర్ రోజర్ హగ్ కుక్ మాట్లాడుతూ భారత్, ఆస్ట్రేలియా మధ్య వాణిజ్య సంబంధాలు మెరుగు పరిచేందుకు చాలా మంది శ్రమించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో. ఫిషింగ్, ఆక్వా కల్చర్ రంగాలు ముందంజలో వున్నాయని అన్నారు. ఇరుదేశాల మధ్య కుదిరిన ఒప్పందాలు ఆ దేశాలు ఆర్థికంగా మరింత బలోపేతం అవడానికి అవకాశం వుందని అన్నారు. విద్య, పర్యాటక రంగాలు మరింత అభివృద్ధి చెయతాయి అని అన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ గడచిన నాలుగు సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్ జి.డి.పి. రేటు వృద్ధి చెందుతూ వస్తోందని అన్నారు. రాష్టంలో ఫుడ్. ప్రాససింగ్ , కెమికిల్, పెట్రో కెమికల్, ఐటి విద్య రంగాలు మెరుగైన ఫలితాలను సంధిస్తున్నాయిని అన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఏడూ లక్షలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థులు కోర్సులు పూర్తి చేసి బయటకు వస్తున్నారని అన్నారు. ప్రపంచంలో ని అనేక దేశాల్లో తెలుగు విద్యార్థులతో మినీ ఆంధ్ర ప్రదేశ్ కనిపిస్తోంది అని అన్నారు. సురరిపాలన, కచ్చితమైన నాయకత్వం చూసి అనేక దేశాలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయిని అన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లిఖార్జున మాట్లాడుతూ విశాఖపట్నం పరిశ్రమల స్థాపనకు రాష్టంలోనే విశాఖపట్నం ఎంతో అనుకూలమైనదన్నారు. బీచ్ కారిడార్, భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖపట్టణం సిటీ అనుకూలమైనవిగా వివరించారు. వాణిజ్య పరంగా ఎగుమతులు, దిగుమతులు చేసుకోవడానికి రాష్టం ప్రత్యేక వనరులు కలిగి ఉందన్నారు. ప్రకృతి వనరులు అపారంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్టం నుండి ఐటి పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికల్ వలవన్, ముఖ్య కార్యదర్శి సౌరవ్ గౌర్, నైపుణ్యాభివృద్ధి శాఖ ఛైర్మన్ అజయ్ రెడ్డి, నైపుణ్యాభివృద్ధి శాఖ మేనేజింగ్ డ్కెరెక్టర్ ఎస్. సత్యనారాయణ, పరిశ్రమల శాఖ సంచాలకులు డాక్టర్ జి. సృజన, ఆంధ్రా యూనివర్సిటీ ఉప కులపతి ప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడులు. పెట్టడానికి పశ్చిమ ఆస్ట్రేలియా డిప్యూటీ ప్రైమర్ రోజర్ హగ్ కుక్ నాయకత్వంలో వంద మంది సభ్యులతో కూడిన పచ్చిమ ఆస్ట్రేలియా బృందం శనివారం విశాఖ వచ్చింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్. ఎకనమిక్. డెవలప్మెంట్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పశ్చిమ ఆస్ట్రేలియా ప్రతినిధులతో శనివారం ఇక్కడ జరిగిన సదస్సులో ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాల పై సంతకాలు జరిగాయి. పశ్చిమ ఆస్ట్రేలియా, భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు ఈ ఒప్పందాల వలన మరింత బలోపేతం. అవుతాయని అన్నారు. భారత్, ఆస్ట్రేలియా దేశల మధ్య స్నేహ సంబంధాలు అనాదిగా కొనసాగుతున్నాయని, ఇప్పుడు జరిగే వాణిజ్య ఒప్పందాలు ఇరు దేశాలకు మరింత ప్రయోజన కారిగా ఉంటాయని మంత్రి అమర్‌నాథ్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేపట్టిన సంస్కరణలే ఇందుకు కారణమని చెప్పారు. కోవిడ్ సమయంలో కూడా పెద్ద ఎత్తున పెట్టబరాలను రాష్టానికి రాబట్టగలిగామని చెప్పారు. 2019-22 మధ్య 43, 866 కోట్ల యుపాయల మేర పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నా మని చెప్పారు. 2.33 లక్షల మందికి వుద్యోగాలు లభించాయి అని చెప్పారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో విధానం ద్వారా అత్యంత త్వరగా అన్ని రకాల అనుమతులు మంజూరు చేస్తున్నామని చెప్పా అమర్ నాథ్ చెప్పారు. రాష్టలో ఆరు పోర్టులు ఉన్నాయాని, మరో మూడు త్వరలోనే అందుబాటులో రానున్నాయని చెప్పాం. సముద్ర రవాణాలో ఆంధ్రప్రదేశ్ పోర్టులు అత్యున్నత స్థానములో నిలిచాయి. అని అమర్ నాథ్ చెప్పారు. 2020-21లో రాష్టం నుంచి 16.9 బిలియన్ డాలర్స్ విలువైన ఉత్పత్తులను ఎగుమతి చేసిందని అదే 2020-21 లో 22.88 బిలియన్ డాలర్స్ విలువైన ఉత్పత్తులను ఎగుమతి చేశామని తెలియచేశారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**- పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికిన ఈవో**



సింహాచలం (విజయభాను న్యూస్): విశాఖపట్నం పర్యటనలో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం సింహాచలం శ్రీ వరలక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆల ఈవో, అర్చక స్వాముల తో కలిసి సంప్రదా యంగా స్వాగతం పలికారు. అంతరాలయంలో అర్చకులు మంత్రి పేరున ప్రత్యేక పూజలు చేశారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న మంత్రి గోదాదేవి సన్నిధిలో అర్చకుల మంగళహారతులు స్వీకరించారు. బేడామండపమలో మంత్రిని అర్చకులు ఆశీర్వదించారు స్వామివారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలను మంత్రి కి ఈవో అందించారు.



*విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణని మర్యాదపూర్వకంగా కలుసుకున్న గాజువాక జోనల్ కమీషనర్ గా నూతనంగా నియమితులైన పొందూరు సింహాచలం*

మొదటి పేజీ తరువాయి

### రాజకీయంగా ఎదుర్కోలేక

# తప్పుడు ప్రచారాలు

సిమెంట్స్‌కు చెందిన నంద్యాల విష్ణురాజు చంద్రబాబు కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. బాబు దావోస్ పర్యటనలకు వెళితే ఆయన వెంటే విష్ణురాజు కూడా ఉంటాడు. హెరిటేజ్ ఫుడ్స్‌లో కూడా విష్ణురాజు డైరెక్టర్. ఆయన అమర్‌రాజా బ్యాటరీస్‌లో కూడా డైరెక్టరే. హెరిటేజ్ లో డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న నంద్యాల విష్ణురాజు అమర్‌రాజా బ్యాటరీస్ లో కూడా డైరెక్టర్ గా ఉన్నారు. మరి అమర్ రాజా కూడా చంద్రబాబు నాయుడు బినామీదే అని నేను అనవచ్చా? అమర్‌రాజా నారా బ్రాహ్మణి సంస్థ అని అంటే ఆయన ఏమని సమాధానం ఇస్తాడు? బాబు నోరు మూయించాల్సిన అవసరం వచ్చింది కాబట్టి ఇవన్నీ మాట్లాడాల్సి వస్తోందని హెచ్చరించారు.

నారా బ్రాహ్మణి, భువనేశ్వరిలు డైరెక్టర్లుగా ఉన్న అన్ని కంపెనీల అడ్రస్ ఒక్కటే ఇక నారా బ్రాహ్మణి దాదాపుగా 16 కంపెనీలకు కామన్ డైరెక్టర్. నారా భువనేశ్వరి 17,18 కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నారు. 16 కంపెనీల నుంచి 18 కంపెనీలకు నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి డైరెక్టర్స్‌గా ఉంటే వాటన్నింటికి రిజిస్టర్ ఆఫీసు అడ్రస్ ఒక్కటే. హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ కాలనీలోని కార్యాలయం నుంచే ఆ కంపెనీలన్నీ ఆపరేట్ చేస్తున్నారు. బోగస్ కంపెనీలు, జన్యూన్ కంపెనీలు, కామన్ డైరెక్టర్లుగా ఉన్న కంపెనీలన్నీ ఒకే అడ్రస్‌లో ఉన్న కార్యాలయం నుంచే పని చేస్తున్నాయి. కామన్ డైరెక్టర్‌గా ఉంటే ఆ కంపెనీ మనది అయిపోతుందా? అనే దానిపై పాత్రికేయ మిత్రులే ఆలోచించాలి. క్రూయిజ్ కంపెనీ నా కూతురికి సంబంధించిందంటూ విమర్శలు చేస్తున్నారు. ఆ కంపెనీ ఎవరిదో, ఏమిటో మా వియ్యంకుడి కుటుంబానికిగానీ, నాకుగానీ తెలియదు. కానీ చంద్రబాబు నాయుడికి మాత్రమే ఆ క్రూయిజ్ కంపెనీ మాదని తెలిసింది. పత్రికా ముఖంగా చెబుతున్నాను. ఒకవేళ క్రూయిజ్ కంపెనీ మాదైతే బాబుకు ఫ్రీగా రాసిచ్చేస్తా, తీసుకోమని కోరుతున్నా. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు ఎంత అబద్ధాలకోరు అనేది ప్రజలందరూ గమనించాలి.

హెరిటేజ్ ఫుడ్స్‌లో వడ్లమూడి నాగరాజు డైరెక్టర్‌గా ఉన్నారు. చంద్రబాబు కుటుంబానికి కూడా ఆ కంపెనీలతో సంబంధం ఉన్నట్టేనా?. రాజకీయంగా ఎదుర్కొనలేక చంద్రబాబు, లోకేష్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అనవసరంగా అసత్య ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోము. పరిధి దాటవద్దని చంద్రబాబు, లోకేష్‌కు వార్నింగ్ ఇస్తున్నాను. సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో తిట్టిస్తున్నారు. మా పార్టీపై బురద జల్లడం మానుకోవాలి. కార్పొరేట్ రంగంలో చంద్రబాబుకు ఉన్న చరిత మరెవరికీ లేదు. వరసకు చంద్రబాబు నాకు అన్న అవుతారు. నా భార్య బంధువును తారకరత్న పెళ్లి చేసుకున్నారు. అలా అయితే చంద్రబాబు అస్తులన్నీ నావే అవుతాయా?. చంద్రబాబు పచ్చి అబద్దాల కోరు. ఆకాశంపై ఉమ్మేస్తే మీ మీదే పడుతుంది చంద్రబాబు. ముత్తురాజు విజయకుమార్‌కు సత్యం కంపెనీతో సంబంధం ఉంది. ముత్తురాజుకు మీ కంపెనీలతో సంబంధం ఉంది. అలాంటప్పుడు మీకు సత్యం కంపెనీతో సంబంధం ఉన్నట్టేనా?. ఏదో ఒక రకంగా బురద జల్లేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి మానుకోవాలి" అని హెచ్చరించారు.

మద్యంలో వాడకూడని పదార్థాలు ఉన్నాయంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంపై.. శాంపిల్స్ తీసి, ల్యాబ్‌కు పంపించాం. ఫిర్యాదులు వచ్చినప్పుడల్లా ఈ ప్రక్రియ నిరంతరాయంగా జరుగుతుంది. అదేవిధంగా హెరిటేజ్ పాలు... హ్యూమన్ కంజెంప్షన్ కు(మానవ వినియోగానికి) సరైంది కాదని తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు బ్యాన్ చేశాయి. ఆ పాలను కూడా పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపాం. వాటితోపాటు మద్యానికి సంబంధించిన టెస్టుల కోసం ల్యాబ్ కు పంపించాం. చంద్రబాబు హయాంలోనే 20 డిస్టలరీలకు లైసెన్స్‌లు ఇచ్చాడు. 254 కొత్త బ్రాడ్స్‌కు అనుమతి ఇచ్చాడు. మద్యంలో ఆరితేరినవాడు చంద్రబాబే. మేము కాదు. ల్యాబ్ నివేదికలు వచ్చాక అందరికీ వెల్లడిస్తామని విజయసాయిరెడ్డి అన్నారు.

## రాష్ట్రంలో మార్పు రావాలి అంటే గోదావరి జిల్లాలతోనే సాధ్యం

డబ్బులు తీసి ఇవ్వడం తమకేమీ సరదా కాదని పేర్కొన్నారు. కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు జగన్ ఇష్టపడటం లేదన్నారు. నెరవేర్చలేని హామీలను ఎందుకు ఇచ్చారని రాష్ట్ర ప్రభుత్వాన్ని పవన్ ప్రశ్నించారు. రైతు చనిపోతే ఆ కుటుంబానికి కనీసం రూ.7లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెల్లించే పన్నులనే ప్రభుత్వం ప్రజలకు ఇస్తోందని వివరించారు. కోనసీమకు అంబేడ్కర్ పేరు పెడితే మొదట స్వాగతించింది తామేనని గుర్తు చేశారు. జనసేన అధికారంలోకి వస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు చేస్తామని వివరించారు. "నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం. ఎన్నికల్లో యువత ఎవరి పక్షం ఉంటారో నిర్ణయించుకోవాలి. ప్రజలు కులాల స్థాయిని దాటి ఆలోచించాలి. ధైర్యం లేకుంటే అరాచకమే రాజ్యం ఏలుతుంది. ప్రభుత్వం తప్పు చేస్తే సరిచేసే బాధ్యత యువత తీసుకోవాలి. వైకాపాలోనూ కొందరు మంచి వారు ఉన్నారు. తప్పులు సరిదిద్దుకోవాలని ప్రభుత్వానికి వారు చెప్పాలి. మా పార్టీ అభ్యర్థులను చూడవద్దు.. నన్ను చూడండి. గోదావరి జిల్లాల్లో మార్పు మొదలైతే పులివెందుల వరకు వెళ్తుంది. మార్పు కోసమే జనసేన పార్టీ వచ్చింది" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# బీసీలకు అండగా టీడీపీ

### కష్టపడి పని చేసే వారిని గుర్తించి ప్రోత్సహిస్తుంది

**- రాష్ట్ర తేదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): రాష్ట్ర బీసీ సాధికారత సమితిలో సగర కులం నుంచి జంపన వీర శ్రీనివాస్ ను రాష్ట్ర కన్వీనర్ గా నియమించినందుకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో అచ్చం నాయుడు ని కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన జంపన వీర శ్రీనివాస్. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని, బీసీల సాధికారత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు బీసీలకు అండగా ఉంటూ, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పదవులు ఇస్తూ ప్రోత్సహి స్తుందని, దానిలో భాగంగానే ఈ రోజు బీసీ సాధికారత లో సగర కులం నుంచి జంపన వీర శ్రీనివాస్ ను రాష్ట్ర అధ్యక్షులుగా నియమిం చామని, శ్రీనివాస్ కష్టపడి పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అచ్చం నాయుడు అన్నారు. బాబు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు దగ్గర నుంచి, జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, లోకేష్ బాబు వరకు బీసీల అభ్యున్నతికి, బీసీ సాధికారత కు కట్టుబడి ఉన్నారని, తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని, కావున రాబోయే రోజుల్లో మనం అందరం కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం అని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి వీరస్వామి, వల్లూరు కిరణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# అరకు టౌన్‌షిప్ రోడ్ల గుంతలు మరమ్మతు పనులు చేపట్టండోయ్ మహా ప్రభో!!

## జనసేన నాయకులు సాయిబాబా దురియా, అల్లంగి రామకృష్ణ, కిలో రాజ్‌భరత్



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) : రెండో రోజుగుడ్ మార్నింగ్ సియం సార్ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ పిలుపుమేరకు డిజిటల్ క్యాంపెయిన్ భాగంగా అరకు నియోజకవర్గం కేంద్రం టౌన్షిప్ పరిధిలో గల ప్రధాన రహదారి ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద గజానికి దూరంలో రోడ్ల గుంతలు వద్ద జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సాయిబాబా దురియా. మండల అధ్యక్ష కార్యదర్శులు అల్లంగి రామకృష్ణ. కీల్లో రాజ్ భరత్. సంతోష్ సింగ్. గతం లక్ష్మణరావు తదితరుల ఆధ్వర్యంలో రోడ్ల గుంతలు పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం టౌన్షిప్ పరిధిలోగల రోడ్ల గుంతలు పరిస్థితి యే ఇంత సమస్య గా ఉంటే మారుమూల ప్రాంతాలలో గల గిరిజన గ్రామాలలో రోడ్ల పరిస్థితి ఎట్లా ఉంటదో ఈ వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఎదుర్కోవాల్సి వచ్చిందని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గత నెల నిర్వహించిన మున్సిపల్ అధికారుల సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో ఉన్న రోడ్ల గుంతలు జూలై 15 కల్లా పూర్తి చేస్తానని ఆమి ఇచ్చిన ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం ఎక్కడ నిద్రపోతోందని తెలిపారు. నిద్రపోతున్న ఈ ప్రభుత్వానికి జనసేన పార్టీ నిద్ర నుంచి లేపుతుంది అని, వైయస్సార్ ప్రభుత్వానికి జనసేన మేలుకొలుపు తుందని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ పర్యాటక కేంద్రమైన అరకు నియోజక వర్గ కేంద్రం టౌన్షిప్ పరిధిలో ఇంత అధ్వానంగా రోడ్ల పరిస్థితి ఉంటే జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంతగానో సిగ్గుపడాలో వారు ఆలోచించుకోవాలని తెలిపారు. వైఎస్సార్ ప్రభు త్వం అరకు టౌన్షిప్ పరిధిలోగల రోడ్ల గుంతలు పరిస్థితి దృష్టిసారించి రోడ్ల మరమ్మతు తక్షణమే చేపట్టాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందనారు. దీనికి ముందు గాను రోడ్ల గుంతలు సమస్యలు పరిష్కరించాలని ప్రభు త్వానికి నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు రాజు.రవి. నంద తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ



గాజువాక (విజయభాను న్యూస్ ): ఆగస్ట్ 10వ తేదీన గాజువాక జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో జర్నలిస్టులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్న సందర్భంగా టోర్నమెంట్ బ్రోచర్ ని గాజువాక మీడియా ప్రతినిధులతో కలిసి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గ వైఎస్సార్ సిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మెన్ భూపతిరాజు శ్రీనివాస్ రాజులు కలిసి శనివారం క్రికెట్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ నిరంతరం వార్తల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మీడియా మిత్రులు సరదాగా ఆటవిడుపు కోసం క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహించడం ఆనంద దాయకం అని అన్నారు. జర్నలిస్ట్ లకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ దేవన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు వలన ఆరోగ్యం గా ఉంటారని, న్యూస్ కోసం తిరిగి స్ట్రెస్ అవుతున్న జర్నలిస్టులు కాస్తా ఆటవిడుపుగా ఉంటుందని, జర్నలిస్టు క్రీడల్లో కూడ నైపుణ్యం ప్రదర్శించాలని సూచించారు. స్పోర్ట్స్ చైర్మన్ భూపతి రాజు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గాజువాక జర్నలిస్టు సేవాభావం కలవారని, ఎవరికీ ఏ సమస్య వచ్చినా ముందుంటారని అలాగే క్రీడల్లో కూడా మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం లో గాజువాక జర్నలిస్టులు ఈశ్వర రావు, పరశురాము,శశి, మూల గిరి బాబు, మూర్తి, సంతోష్, ప్రసాద్, బత్తిన రాజు,ప్రకాశ్, నీరకొండ నాయుడు శ్రీను, బాలు, వసంత్ తదితర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# గెలుపొందిన విజేతలను అభినందించిన ఎంపీపీ పైలా



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ వై.సి.పి స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నాడు అనకాపల్లి మండలం గవరపాలెం లో రాజీవ్ గాంధీ ఇన్డోర్ స్టేడియం లో సౌత్ ఇండియన్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ డి వి ఆర్ కప్ - 2022 పోటీలు వై.సి.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు ప్రారం భించారు. ఈ పోటీలు రెండు రోజులు పాటు నిర్వహించగా, ఈ పోటీల్లో పరవాడ మండలం కి చెందిన డీసెంట్ షాట్ ఖాన్ మార్షల్ అర్ట్స్ అసోసియేషన్ వారు ఈ పోటీల్లో మొదటి విజేతులగా గెలుపొందారు.ఈ సందర్భంగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు స్థానిక పార్టీ కార్యాలయంలో మెయిన్ కోచ్ గోవింద్ యాదవ్ ని అభినందించి, అసిస్టెంట్ కోచ్ లోవరాజు, ములకలపల్లి రమణ, మహేష్ ని సత్కరించి, గెలుపొందిన క్రీడాకారులు ను మెడల్స్ వేసి అభినందించారు. ఈ సందర్భంగా పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సౌత్ ఇండియన్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ నిర్వహించటమనేది చాలా శ్రమతో కూడుకున్న విషయమని, దిని నిర్వహణ కత్తిమీద సాము లాంటిదని అలాంటి ఛాంపియన్ షిప్ ను మన అనకాపల్లి లో నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఎంతో పట్టుదలతో, శ్రమతో నిర్వహించిన పోటీలు అద్భుతంగా జరిగి, ప్రతిభవంతులు వెలుగులోకి రావటానికి ఈ పోటీలు మరింత దోహద పడతాయని అని అన్నారు. ఇటువంటి క్రీడా పోటీలు మహిళలు కు ఆత్మ రక్షణ లో ఎంతో ధైర్యాన్ని నింపుతాయని తద్వారా వారిని వారు రక్షించుకోగలుగుతారని తల్లితండ్రులు తప్పకుండా తమ పిల్లలకు ఇటువంటి కరాటే విద్యను నేర్పించాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రాపు వరలక్ష్మి సీతారామయ్య, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వై.సి.పి నాయకులు కావలి వాసు, పైల హరీష్, లక్ష్మీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 2,3 తేదీల్లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బీసీల సామాజిక హక్కుల కోసం జాతీయ స్థాయిలో గళమెత్తేందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాచరణ సిద్ధం చేసింది.తమ హక్కు సాదనే ధ్యేయంగా హస్తినాకు పయణమవుతున్నట్లు విశాఖలో బీసీ సంఘం నేతలు ప్రకటించారు.ఆగష్టు 2,3 తేదీల్లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టి కోల్పోతున్న హక్కులను పరిక్షించుకుంటామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ తెలిపారు.విశాఖ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బెరు కుమారు స్వామి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో జరిగే ధర్నాను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా బీసీలకు రాజ్యాధికారం అందలేదని,బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో గత కొంత కాలంగా బీసీల అభ్యుదయం కోసం పోరాటాలు చేస్తోందని, కేంధ్ర ప్రభుత్వం బీసీలకు సంక్షేమ పధకాలను ప్రవేశపెట్టిన ధాఖలాలు లేవని,గతంలో పెద్దఎత్తున పోరాటాలు చేసినా ప్రయోజనాలు మాత్రం బీసీలకు అంతంత మాత్రంగా దక్కుతున్నాయని, కుల జగగనన చేపట్టాలని డిమాండ్ ఉన్నా కేంద్రంలో స్పందన రావడం లేదని,పార్లమెంటు సమావేశాల నేపద్యంలో తక్షణమే కుల జగగనన చేపట్టాలని డిమాండ్ చేశారుఅలాగే జాతీయ బిసి సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బిరు కుమార్ స్వామి మాట్లాడుతూ హాలో బి సి చలో ఢిల్లీ అనే నినాదం తో పోస్టర్ నీ రిలీజ్ చేశారు. ముఖ్యంగా బీసీల ప్రత్యేక మంత్రిత్వశాఖను కూడా ఏర్పాటు చెయ్యాలని కోరారు.బీసీ మహిళలకు రిజర్వేషన్ కూడా అమలు చెయ్యాలని కోరారు. అలాగే జంతర్ మంతర్ లొ ధర్నాకు ఆంధ్ర రాష్ట్ర నుండి సుమారు 1000 మంది వరకు పాల్గొంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పితాని ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు నమ్మి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి అన్నాజి రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరణికాన బాబురావు, శ్రీకాకళం జిల్లా అధ్యక్షుడు పి.చంద్రపతి రావు మహిళ నాయకులు ఈశ్వరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వాములు కావాలి




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వాములు కావాలని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణ మూర్తి రాజు (కన్నబాబురాజు) అన్నారు. శనివారం మండల కేంద్రమైన అచ్యుతా పురంలో ఏషియన్ పెయింట్స్ సహకారంతో అంబుజా సిమెంటు ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సామాజిక మరుగుదొడ్లు ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.

అలాగే చీమలాపల్లి పంచాయితీ చీమలాపల్లి, అప్పన్నపాలెంలో వాటర్ ట్యాంక్, మినరల్ ఆర్.ఒ వాటర్ ప్లాంట్లు, పూడిమడకలో రెండు చోట్ల సామాజిక మరుగుదొడ్లు, కొండకర్లలో ఆర్.ఒ ప్లాంట్, మళ్ళవరంలో ఆర్.ఒ ప్లాంట్ ఏర్పాటు చేసిన వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మెన్ యు. సుకుమారు వర్మ, ఏషియన్ పెయింట్స్ హెచ్ఆర్ శివప్రసాద్, వై.శ్రీనువాస రావు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, జడ్పీటీసీ లాలం రాంబాబు, కో-జెడ్పిటిసి నర్మాల కుమార్, సర్పంచ్లు కూండ్రపు విమలా నాయుడు, సియ్యాద్రి బుజ్జి, పిన్నమరాజు వాసు, చేపల సుహాశిని వెంకటరమణ, ఎంపీటీసీలు ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి బాబ్జి, నగిరెడ్డి నాగేశ్వర్రావు, రావి నాగలక్ష్మి శోభన్ బాబు, పోలవరపు పారు నాయుడు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గర్భిణీ బాలింతలు అంగన్వాడీ కేంద్రంలోనే భుజించాలి

## ఐసిడిఎస్ గిడుతూరు సెక్టార్ సూపరైవైజర్ ఐ.సత్యవతి



అనకాపల్లి జిల్లా (మాకవరపాలెం) (విజయభాను న్యూస్) : లబ్ధిదారులందరూ అంగన్వాడీ కేంద్రంలోనే ఆహారం తీసుకునేలా కార్యకర్తలు వారిని ఆహ్వా నించాలని గిడుతూరు సెక్టార్ సూపర్వైజర్ ఐ సత్యవతి అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. శనివారం మండలంలోని నారాయణరాజు పేట, బిఎస్ పేట, పి పి అగ్రహారం తదితర అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో జరుగుతున్న వ్యాక్సినేషన్, ఫీడింగ్ తదితర విషయాలపై ఆమె వారితో మాటా ్లడారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రానికి వచ్చి కేంద్రంలోని ఆహారం భుజించే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు విధిగా గర్భిణీ బాలింతలకు అవగాహన కల్పించాలని సూచించామన్నారు.

ఇదే విషయాన్ని బాలింతలు గర్భిణీ స్త్రీలు పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# నేడు ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు


భీమునిపట్నం(విజయభాను న్యూస్) : స్థానిక చిన్న బజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం1.30 వరకు ఈ మెడికల్ క్యాంపు ఉంటుందనీ అన్నారు. అన్ని రకాల వయస్సుల వారికి,అన్ని వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచిత హెూమియో మందులు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలనీ కోరారు.

## రేపు చేపలుప్పాడ లో

# ఉచిత వైద్య శిబిరం

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : జీవీఎంసి భీమిలీ జోన్ నాలుగో వార్డు పరిధిలో గల చేపలుప్పాడ గ్రామం తుపాను రక్షిత భవనం (సైక్లోన్ షెల్టర్)లో ఐ ఎన్ ఎస్ కళింగ వారి సహకారంతో ప్రజోపయోగ నిమిత్తం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు (కొండబాబు) అన్నారు. నాలుగోవార్డు పరిధిలోగల ప్రజానీకం ఈ సదవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# కె ఆర్ కె మూర్తి మృతికి సంతాపం



విశాఖపట్నం : ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ పారిశ్రామిక కంపెనీలకు గౌరవ సలహాదారులుగా వ్యవహరించి హెచ్ఎంటి కంపెనీకి సీఎండీగా చక్కని సేవలందించి విశాఖలో స్థిరపడిన ప్రముఖ సంఘ సేవకులు మరియు భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ సభ్యులు దివంగతులైన కె ఆర్ కె మూర్తి అకాల మృతికి సంతాపం తెలియజేస్తున్నాము. జాతీయస్థాయి సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షునిగాను, బీవీపీ జోనల్ చైర్మన్ గాను , భారత్ వికాస్ పరిషత్ జాతీయ స్థాయికి ఉపాధ్యక్షులుగాన, బివిపి వికలాంగ సహాయత యోజనకు రాష్ట్ర పోషకులుగా వ్యవహరించారు. ఇవి కాకుండా మరిన్ని స్వచ్ఛంద సంస్థల్లో గౌరవ ప్రధమైన హెూదాల్లో విశేషమైన సేవలు అందించి వాటి ఉన్నతికి కృషి చేశారు. వీరి అకాల మృతికి భారత్ వికాస్ పరిషత్ ప్రాంత అధ్యక్షులు వంకాయల సన్యాసి రాజు, జాతీయ స్థాయి ప్రతినిధి రమేష్ చంద్ జైన్, దక్షిణ ప్రాంతీయ స్థాయి ప్రతినిధి ఎం వివి సత్య నారాయణ, బివిపి రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఆధ్యాత్మిక వేత్త ఎమ్ వి రాజశేఖర్, బీవీపీ విశాఖ నగర శాఖ అధ్యక్షులు పి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎస్ సోమరాజు సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# విజయభాను సంపాదకీయం

## నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీ

ఇప్పటి తరానికి- అంటే 2000 సంవత్సరం తర్వాత పుట్టినవాళ్లకు (పోస్ట్ మిలీనియం జనరేషన్‌కు) టెక్నాలజీ ప్రధాన సాధనం, ఆసక్తి. ఈ టెక్నాలజీ ఆధారిత పరికరాలతో పనిచేస్తుంటారు. ఆధునిక సౌకర్యాలు పొందుతుంటారు. ఇలా నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీతోనే వాళ్ల అనుబంధం పెనవేసుకుంటున్నది. ఏ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుందో ఆన్‌లైన్ రివ్యూలు చూసి తెప్పించుకుంటారు. ఎలాంటి బట్టలు కావాలన్నా, సినిమాలు చూడాలనుకున్నా, ప్రయాణాలు చేయాలనుకున్నా, డాక్టర్‌ను కలువాలనుకున్నా ప్రతిదానికీ ఆన్‌లైన్ మార్గమే పరిష్కారం. ఎలక్ట్రానిక్ టెక్నాలజీపైనే విస్తృతంగా ఆధారపడే 'ఇ- జనరేషన్' ఇది. మొబైల్ ఫోన్ ద్వారా కంఫర్ట్ జోన్‌ను ఏర్పరుచుకున్న తరం ఇతరత్రా కోల్పోతున్నదేమిటో అర్థం చేసుకోలేకపోతున్నది.

యువతరంలో కొందరు ఊహాలోకంలో విహరిస్తూ, సినిమాలు, రకరకాల మీడియాల ప్రభావాలకు లోనవుతూ ప్రేమ, పెండ్లి పేరిట జీవితాలను గందరగోళానికి గురిచేసుకుంటున్నారు. కాలేజీ చదువులప్పుడే తప్పనిసరిగా ప్రేమించాలి, లేకుంటే జీవితం వ్యర్థం అనుకుంటున్నారు. కొంతకాలానికే ప్రేమ విఫలమయిందంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు ఎదుటివారిపై ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. కొన్నిసార్లు తమ ప్రేమను తల్లిదండ్రులు అంగీకరించడంలేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వార్తలు తరచూ మీడియాలో కనిపిస్తున్నాయి. తాజాగా.. పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు తన ప్రియురాలు చనిపోయిందని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో తన ప్రేమను నిరాకరించిందంటూ ఓ ఇంటర్ అమ్మాయిని యువకుడు పొడిచి చంపాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లిదండ్రులు తమ పెండ్లికి అంగీకరించడం లేదంటూ యువతీయువకుల జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా అర్థాంతరంగా బతుకులను ముగించేస్తున్న ఘటనలు సమాజానికి ఆందోళనకరమైన పరిణామం. ఆధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధితో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్టు ఒకవైపు భావిస్తుంటే, మరోవైపు మానవ జీవితంలో ఇలాంటి అపసవ్యతలు ఎందుకు సంభవిస్తున్నాయనేది విశ్లేషించుకోవాల్సిన అంశం.

ఈ తరానికి స్వతంత్రంగా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. డామినేట్ చేస్తుంది. తమ కంఫర్ట్ జోన్‌కు ఇబ్బందికరమనుకుంటే ఎలాంటివారినైనా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించాలనుకుంటారు. తల్లిదండ్రులతో ఎక్కువగా కలిసి ఉండాలనే ఆలోచన ఉండదు. అలాగే బంధుమిత్రులు.. వాళ్లతో అనుబంధాల విషయంలోనూ భిన్నంగానే ప్రవర్తిస్తుంటారు. ఇలా ఒకవైపు ఏకపక్షంగా జీవించే లక్షణాలుండేవారికి, మరోవైపు కొన్ని సమస్యాత్మక పరిస్థితుల్లో దృఢంగా, ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే ట్కస్థైర్యం లోపించడం విచిత్రకరంగా అనిపిస్తుంది. వీటికి కారణాలను అన్వేషిస్తే- పెరుగుతున్న పోటీ, అవాస్తవిక జీవిత లక్ష్యాలు, ఒంటరితనానికి లోనుకావడం వంటి అంశాలని భావించవచ్చు. జీవన నైపుణ్యాలను తగినంతగా అలవరుచుకోలేనప్పుడు సమస్యలు వారిని భయపెడతాయి. ఇతరుల నుంచి సరయిన సహాయ సహకారాలు పొందకుండా రకరకాల ఆలోచనలతో నిర్ణయాలకు వస్తుంటారు. ఇప్పటి ఆధునికత ఆత్మనిబ్బరాన్ని కలిగించలేకపోతున్నది. 'ఇ- జనరేషన్'కు ఇంగితం లోపిస్తున్నది. దానిని సరిదిద్దాల్సి ఉన్నది. టీనేజ్, యువతీయువకులకు విపరీత ఆలోచనలు రావడానికి కారణాలను అనేక రకాలుగా విశ్లేషించుకోవచ్చు. పరిణతి లేకపోవడం, ఎమోషనల్‌గా తొందరపడటం అనిపించినప్పటికీ వాటికీ పరిష్కారాలను పరిశీలించాలి. ఇంటిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, స్నేహితులు, బయట ఇరుగుపొరుగు.. వీరందరితో అనుబంధాలు కూడా కీలక ప్రభావం చూపుతాయని గమనించాలి. అలా పెరిగేవారిలో తొందరపాటు ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం తక్కువ. పలు సందర్భాల్లో సమస్యలకు పరిష్కార మార్గాలను పరిశీలించే స్వభావం అలవడుతుంది. తీవ్ర నిర్ణయాలకు వచ్చేవారి లక్షణాలను గమనిస్తే- వాళ్ల ప్రవర్తనలో విపరీత ధోరణులుంటాయి. మాట్లాడటం, నిద్రపోవడం, తినడంలో తేడాలను గమనించాలి. ఇవన్నీ అయితే ఎక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. మానసికంగా కుంగుబాటులో ఉంటారు. ఏడుస్తుంటారు. బిగుసుకుపోతారు. చూపుల్లో, చేతల్లో అశాంతి కనిపిస్తుంది. స్తబ్ధుగా లేదా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తారు.

# విద్యా స్ఫూర్తితో నోటు పుస్తకాల పంపిణీ

## - చిన్నారుల విద్యపై శ్రద్ధ చూపిన సీతంరాజు సుధాకర్





పూర్ణామార్కెట్ (విజయభాను న్యూస్): ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన స్ఫూర్తిగా తీసుకుని పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు విశాఖ దక్షిణ నియోజకవర్గ నాయకుడు,బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ప్రకటించారు.శనివారం దక్షిణ నియోజక వర్గ పరిధిలో పలు వార్డుల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సీతంరాజు సుధాకర్ సహాయంతో ఏర్పాటుచేసిన నోటుపుస్తకాలను స్థానిక వైసీపీ నాయకులు పంపిణీ చేసారు.జీవీఎంసీ 32వార్డు రైల్వే హై స్కూల్,ప్రాధమిక ప్రభుత్వ పాఠశాలల్లో స్థానిక వైసీపీ నాయకుడు ఎస్ కే సలీమ్‌ఆధ్వర్యంలో సుమారు 6000 వేల నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.జీవీఎంసీ 33 వార్డు ఎం జీ ఎం ప్రాధమిక ప్రభుత్వ పాఠశాలలో 33 వార్డ్ వైస్సార్సీపీ ఇంచార్జ్ పచ్చిరిపల్లి రాము ఆధ్వర్యంలో సుమారు 5000 వేల నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.జీవీఎంసీ 35 వార్డు జీవీఎంసీ ప్రభుత్వ పాఠశాలలో వైసీపీ సిటీ ప్రధాన కార్యదర్శి వి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులందరికీ పుస్తకాలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా పుస్తకాలు తీసుకున్న విద్యార్థినీ,విద్యార్థులు వారి తండ్రులు స్పందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యాకానుక పేరుతో స్కూల్ బ్యాగు,పాఠ్య పుస్తకాలు, షూలు,టై,బెల్టు,దుస్తులు అందచేస్తే అయన స్ఫూర్తితో సీతంరాజు సుధాకర్ నోటు పుస్తకాలు బహుకరించడం సంతోషంగా ఉందన్నారు.చిన్నారుల విద్యపై శ్రద్ధ చూపి పుస్తకాలు పంపిణీ చేసిన సుధాకర్ కు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు సీతంరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి తన పరిధిలో సహాయ సహకారాలు అందించడమే లక్ష్యమని తెలిపారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజక వర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని సుధాకర్ తెలిపారు. పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయుకులు నీలి బాబు,యల్లజి, రమేష్, ఉమ,అరుణ్,హరి,కోరుకొండ సూర్యప్రసాద్, పిల్లి గోవింద్ రాజు,బొడ్డేటి ప్రసాద్,నరసింగ్, కొండబాబు,నిలకంఠం,శ్యాం,పొలరాజు,పిన్నిటి శ్రీనివాసరావు,వాసు, పిల్లిచిన్ని,పిల్లి రాజు, మొక్కల శ్రీను,ప్రభ,శివ మహేష్, సూరిబాబు, పితాని రాజు,జగన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం హోటల్ నోవాటెల్ ల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న
ది పింక్ టౌన్ పాప్ అప్ బజార్ (ఎక్సిబిషన్ అండ్ సేల్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథ వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పాల్గొని ప్రారంభించడం జరిగింది.రమణి కుమారి మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్లో దేశవ్యాప్తంగా ఉన్న డిజైనర్స్ యొక్క వస్త్ర దుకాణాలు,కరణ్ జోహార్ గారి డిజైనింగ్ జూలరీ మరియు డైమండ్ గోల్డ్ జ్యూవలరీ ఉన్నాయని విశాఖ ప్రజలు దీన్ని వినియోగించుకోవాలని ఆమె తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మహిళా భాగస్వాములు అంకిత, దివ్య, భారతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుది పైశాచిక ఆనందం

- *నమ్మినవారికే నామం పెట్టే చరిత్ర తేదేపాది*
- *ఇతర రాష్ట్రాల్లో పాడైన రోడ్ల ఫోటోలతో తప్పుడు ప్రచారం*
- *ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయిరెడ్డి*



విశాఖపట్నం (విజయభాను న్యూస్): దేశంలోనే అత్యంత ప్రజాదరణ కల్గిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఓవైపు ప్రశంసల జల్లు కురుస్తుంటే తట్టుకోలేని చంద్రబాబు నాయుడు, పచ్చమీడియా జగన్మోహన్ రెడ్డి విశ్వసనీయత తగ్గిందని, ప్రభుత్వ పనితీరు బాగాలేదని బోగస్ సర్వేలతో పైశాచిక ఆనందం పొందుతున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

ఈ మేరకు శనివారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. బోగస్ సర్వేలతో పైశాచిక ఆనందం పొందగలరేమో కానీ, చంద్రబాబుకు ప్రజాదరణ పెరిగిందని చెప్పే ధైర్యం మాత్రం వారిలో లేకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలా చెప్తే ప్రజలు తరిమికొడతారని, కట్టకట్టి గోదావరి వరదలో విసిరేస్తారని అన్నారు. పచ్చ కుల మీడియా రోజుకో వస్త్రం విడిచేస్తూ రోత పుట్టిస్తోందని, మోకాళ్ల మీద పాకుతున్న వారి కులదైవం బాబు కోసం చివరకు నగ్న ప్రదర్శనకు సిద్ధమయ్యారని ఏద్దేవా చేసారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళలో అన్ని పార్టీలకు సొంత పత్రికలున్నాయని కుల ప్రయోజనాలే ముఖ్యం అనుకునే ఇటువంటి వారికంటే అవి చాలా నయమని అన్నారు. మంగళగిరిలో పార్టీ ఆఫీసు కట్టిన కాంట్రాక్టర్లకు 21 కోట్లు ఎగ్గొట్టిన చరిత్ర తెలుగు దొంగల పార్టీదని అన్నారు. బిల్లులు చెల్లించలేదని తెలంగాణ హైకోర్టును ఆయా కాంట్రాక్టర్లు ఆశ్రయించారని గుర్తుచేసారు. నోటీసులు ఇచ్చినా జాప్యం చేయడంతో వివాదం పరిష్కారానికి రిటైర్డ్ జస్టిస్ స్వరూప్ రెడ్డిని హైకోర్టు నియమించిందని, చంద్రబాబు సారధ్యంలోని వెన్నుపోటు పార్టీ ఎంత ఘన చరిత్ర కల్గినదో అర్థం చేసుకోవాలని, నమ్మిన వారికే నామం పెట్టే చరిత్ర వారిదని అన్నారు. బాగున్న రోడ్లను తవ్వుతూ, వర్షాలకు దెబ్బతిన్న రోడ్లపై సెల్ఫీలు దిగేకంటే వాటిని పూడ్చి పేరు తెచ్చుకోవాలని తేదేపా నాయకులకు హితవుపలికారు. మన రోడ్లను మనమే బాగుచేసుకుందాం' అనే స్ఫూర్తిని ప్రదర్శించండని తద్వారా జనాదరణ పెరుగుతుందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో పాడైన రోడ్ల ఫోటోలతో ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేయడంతో ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు.

## విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ను సందర్శించిన ఆస్ట్రేలియా ప్రతినిధుల బృందం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): భారత్ ఆస్ట్రేలియా ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఆస్ట్రేలియా నుంచి బృందం ఈరోజు విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ కు సందర్శించి. ఏపీ మెకనైజ్డ్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరా మ్ ఆధ్వర్యంలో మత్స్యకారులతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర మత్స్యకారులకు ప్రధాన జీవనాధారమైన ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను ఆస్ట్రేలియా ప్రతినిధులకు జానకిరామ్ వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ 9 రూపాయలు అందిస్తూ మత్స్యకారులకు చేయూతనిచ్చిన విషయాన్ని ప్రత్యేకంగా ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రతినిధులకు వివరించి రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను అన్ని రకాలుగా ఆదుకుంటుందని అదే విధంగా ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మత్స్య పరిశ్రమలో పెట్టాలని మౌలిక వసతులు కల్పనలో ఆస్ట్రేలియా విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ కు చేయూత ఇవ్వాలని ఈ సందర్భంగా జానకిరామ్ ఆస్ట్రేలియా ప్రతినిధులను కోరారు ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ మైకల్ కార్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ చొరవ చూపించటం వల్ల ఆంధ్ర ప్రదేశ్ లో మత్స్య పరిశ్రమలో పెట్టుబడులు పెట్టడానికి త్వరలోనే ఒప్పందాలు చేసుకుంటామని అదే విధంగా విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పనకు సంబంధించిన వివరాలను ఆస్ట్రేలియాకు పంపించాలని, భారత ఆస్ట్రేలియా సంబంధాలు స్నేహపూర్వకంగా కొనసాగిస్తామని కార్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా ప్రతినిధులను వాసుపల్లి జానకిరామ్ సత్కరించారు. సమావేశం అనంతరం ఆస్ట్రేలియా ప్రతినిధుల బృందం ఫిషింగ్ హార్బర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కృష్ణారావు మరియు ఎఫ్ డి ఓ శ్రీదేవి అసోసియేషన్ నాయకులు మైలపిల్లి లక్ష్మణరావు, మైలపిల్లి నరసింహులు, రాజేష్, దూడ పోలయ్య గుంటు దానయ్య,అజార్, బొడ్డు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ ఆస్ట్రేలియాతో 8 ఎంవోయూలు కుదుర్చుకున్న ఆంధ్రప్రదేశ్



**పశ్చిమ ఆస్ట్రేలియాతో ఒప్పందం..బంధం మరింత బలోపేతం: పరిశ్రమల మంత్రి అమర్ నాథ్**

**నైపుణ్య కొరత లేకుండా పరస్పరం తోడ్పాటు : నైపుణ్య శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**

**విద్యుత్, భూ గర్భగనులు, ఖనిజాలు, మెరైన్ , పెట్రో కెమికల్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు : ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల**

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ లో గనులు, ఖనిజాలు, విద్య, నైపుణ్యం, విద్యుత్, పరిశ్రమలు, తయారీ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి, సాంకేతిక సహకారం, నైపుణ్యాలు అందించేందుకు పశ్చిమ ఆస్ట్రేలియా ముందుకు వచ్చింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ , పశ్చిమ ఆస్ట్రేలియాల మధ్య సోదర రాష్ట్ర ఒప్పందం ఉంది. దాన్ని మరింత బలోపేతం చేసే దిశగా వివిధ అంశాలలో సహకారానికి సంబంధించి రెండు రాష్ట్రాల ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. వాటిలో మొత్తం 8 అంశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. పశ్చిమ ఆస్ట్రేలియా డిప్యూటీ ప్రీమియర్ రోజర్ కుక్ సారథ్యంలో ఆ రాష్ట్ర ప్రతినిధి బృందం శనివారం విశాఖపట్నం రాడిసన్ హోటల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, గుడివాడ అమర్ నాథ్ లతో సమావేశమైంది. ముందుగా మంత్రులు బుగ్గన, గుడివాడ అమర్ నాథ్, పశ్చిమ ఆస్ట్రేలియా డిప్యూటీ ప్రీమియర్ మంత్రి రాగర్ కుక్, పశ్చిమ ఆస్ట్రేలియా మంత్రి డేవిడ్ టెంపుల్టన్ , పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన , విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మల్లికార్జున జ్యోతి ప్రజ్వలన చేసి పరస్పర అవగాహన ఒప్పంద కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిశ్రమలు, నైపుణ్యం, విద్య, శిక్షణ, గనులు, ఖనిజాలు, తయారీ రంగాల్లో పరస్పర సహకారం దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన గుమ్మాల, భూగర్భ గనుల శాఖ డైరెక్టర్ వీ.జీ వెంకటరెడ్డి, ఐ.టీ, ఎలక్ట్రానిక్స్ శాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్, విద్యుత్ శాఖ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మాడి, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి ఆస్ట్రేలియా ప్రతినిధులకు ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. 100 మందికి పైగా వెస్టర్న్ ఆస్ట్రేలియా ప్రతినిధులు, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి విద్యార్థులు, పారిశ్రామికవేత్తల నడుమ జరిగిన వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో మొత్తం 8 ఒప్పందాలు కుదిరాయి. అనంతరం పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ మీడియాతో మాట్లాడుతూ...ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక ప్రగతివైపు పరుగులు పెడుతున్నట్లు వెల్లడించారు. అపార సహజవనరులు, మౌలిక సదుపాయాలు,పారదర్శక పాలన, పారిశ్రామికవేత్తలతో స్నేహపూర్వక వాతావరణం వల్ల ఏపీకి పెట్టుబడులు రానున్నాయన్నారు. పశ్చిమ ఆస్ట్రేలియాతో ఒప్పందం వల్ల కొన్ని కీలక రంగాలలో కలిసి పని చేస్తూ ముందుకు సాగే అవకాశం ఉంటుందన్నారు. అంతకుముందు ఎంవోయూ సదస్సులో ఆర్థిక , నైపుణ్య శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ లో పట్టభద్రులకు కొదువలేదన్నారు. కానీ, వారికి కావలసిన నైపుణ్యం కొరత ఉన్న నేపథ్యంలో పశ్చిమ ఆస్ట్రేలియా తోడ్పాటు దాన్ని అధిగమించేందుకు కలిసి ముందుకు వెళతామన్నారు. డిప్యూటీ ప్రీమియర్ రోజర్ మాట్లాడుతూ... భారత ప్రభుత్వం ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కొనసాగడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్ని రంగాలలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉన్న రాష్ట్రాలలో ఏపీ ఒకటన్నారు. విద్యుత్, విద్య, నైపుణ్యం సహా పలు కీలక రంగాలలో పరస్పర సహకారం మరింత పెరుగుతుందన్నారు.

# పేద మహిళలకు చీరలు పంపిణీ



గాజువాక (విజయభాను న్యూస్): జాతీయ స్థాయి క్రీడాకారుడు,బాడీ బిల్డర్ రాజారావు జన్మదినం సందర్భంగా పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. 74వ వార్డ్ వైకాపా కార్పొరేటర్ తిప్పల వంశీ అద్వైర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వంశీ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విజయం సాధించి, ఎన్నోసార్లు మిస్టర్ ఆంధ్రగా టైటిల్ పొంది, విశాఖ ఉక్కు బిరుదుతో పాటు డాక్టరేట్ ని సొంతం చేసుకున్న బాడీ బిల్డర్ రాజారావు కి దయల్ నగర్ గ్రామ ప్రజలు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. జాతీయ స్థాయిలో ఎన్నో పథకాలు సాధించి మిస్టర్ ఆంధ్ర టైటిల్ సొంతం చేసుకొని విశాఖ ఉక్కు బిరుదుతో పాటు డాక్టరేట్ ను సొంతం చేసుకున్న రాజారావు ఎంతో మంది యువకులను జాతీయ స్థాయి బాడీ బిల్డర్లను తయారు చేసిన ఘనత రాజారావుకి దక్కిందని, ఎంతో మంది యువకులు స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు సాధించడానికి రాజారావు కృషి చేశారని అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని యువకులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ పుట్టినరోజు వేడుకలలో...

గంట్యాడ గురుమూర్తి, మారుడిపూడి పరదేసి, పిట్టా రెడ్డి, నాయుడు, లోకేష్, రామ లక్ష్మీకరజాడ కృష్ణ, దుర్గా రెడ్డి, కిషోర్, రమణ, దయల్ నగర్ గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

# నమ్మితే నిలబడే స్టార్ మాజీ ఎమ్మెల్యే పంచకర్ల

**- కరోనా బాధిత కుటుంబాల పరామర్శ**

**- కార్యకర్తలుకు అండగా నీను ఉన్నానుంటూ భరోసా**

**- మండలంలో మాజీ ఎమ్మెల్యే పంచకర్ల సుడిగాలి పర్యటన**



వ ర వా డ (వి జ య ం భా ను న్యూస్) : కార్యకర్తలుకు ఏకష్టమోచ్చినా నీను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తూ ,నమ్మిన కార్యకర్తకుఅండగా నిలబడే స్టార్ గా పెందుర్తి మాజీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు అని చెప్పడంలో ఎటువంటి సందేహము లేదు.. శనివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు పంచకర్ల రమేష్ బాబు మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ బోనంగి,భరినికం గ్రామ పంచాయతీల పరిధిల్లో కరోనా సమయంలో మృతి చెందిన బాధిత కుటుం బాలను, ఇతరత్రా కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు.

పర్యటనకు వచ్చిన పంచకర్లకు స్థానిక నాయకుల నుండి ఘన స్వాగతం లభించింది. ముందుగా ఈ బోనంగి పంచాయతీ పరిధిలో బుగుడి రమణ, చందక గోవిందు, చందక రమణ, భరణకం పంచాయతీ పరిధిలో పెంకి ఆదినారాయణ, నేతల నూకాలు, వాసన శెట్టి రాము తదితర కుటుంబాలను పరామర్శించి మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు.

కొంతమంది బాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం స్థానిక వైసిపి కార్యాలయాన్ని సందర్శించారు. పార్టీ కార్యాలయానికి వచ్చిన పంచకర్లను వైసిపి సెంట్రల్ కమిటీ సభ్యులు పైలా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చుక్కా రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, చల్లా కనకారావు దుశాలువ కప్పి పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. మండలంలోని ఈ బొనంగి, భరినికం, పెదముసుడువాడ, లంకెలపాలెం, కన్నురు, రావాడ, పరవాడ, దేశపాత్రునిపాలెం తదితర గ్రామాలకు చెందిన బుగుడి రామ గోవిందరావు, రెడ్డి శ్రీని వాసరావు, సుందరపు అప్పారావు, ఆదిత్య, వర్రి హరి, బొండా తాతారావు, దాట్ల గణేష్ రాజు, పెది శెట్టి సత్యారావు, పెదిశెట్టి రామారావు,కావలి రాజు,వాసు,జమ్ముల అశోక్, మడక రాజుల నాయుడు,బొండా అప్పారావు మాస్టారు, పచ్చిగోరు రమణమూర్తి, చలపతి రామారావు, బొండా రాము నాయుడు, బొద్దపు అయ్యబాబు, బుగుడి రమణ, బొద్దపు శ్రీను, మంత్రి నాయుడు, నెల్లి శ్రీను, గొల్లవిల్లి గంగరాజు, దామురోతి నర్సింగరావు, సాలాపు అమర్నాథ్, బొడ్డు శ్రీను, అమర పిన్ని జోగి నాయుడు తదితర నాయకులు పంచకర్ల పర్యటనలో పాల్గొన్నారు.



## అన్యాయం జరిగిన రైతు కొర్ర పోతయ్యకు

# న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి... భీంపోలు పంచాయతీ సరియా పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే 15/2 లో కొర్ర పోతయ్య జిరాయితీమెట్టు భూమి వైసిపీ నాయకుడు వీరమల్ల ఈశ్వర రావు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న రిజిస్ట్రేషన్ రద్దు చేసి రైతు పోతయ్య కు తిరిగి భూమి అప్పజెప్పాలని సీపీఎం నాయకులు సోమెల నాగులు జేష్ట వెంకటరమణ డిమాండ్లి చేశారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సోమెల నాగులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వైసిపి నాయకులు వీరమల్ల ఈశ్వరరావు ను వదిలేసి కొంత మంది వైసీపి నాయకులు సీపీఎం పార్టీ నాయకుల పై అనవసరమ్కైన ఆరోపణలు చేయడం తగదని అన్నారు, ఈశ్వరరావు వలన అ న్యాయం జరిగిన రైతు పోతయ్య కు తమ పార్టీ మద్దతు ఉంటుందని రెవిన్యూ అధికారులు విచారణ జరిపి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకట్రావు. దేవన్న. సింగులు మామిడి క్రిష్ణలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ... వస్త్ర సంచులనే వినియోగించాలి

## పర్యావరణ పరిరక్షణ..మనందరి బాధ్యత...

**పాత వస్త్రాలతో నూతన వస్త్ర సంచులు తయారు చేయాలి**

**వైసిపి నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు.. ద్రోణంరాజు శ్రీవాత్సవ**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రతీ ఒక్కరూ వస్త్ర సంచులనే వినియోగించాలని ప్రముఖ సంఘ సేవకులు, వైసిపి నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. "ప్లాస్టిక్" తో మానవాళికి, సకల జీవరాసులకు పర్యావరణానికి ముప్పు తప్పదని హెచ్చరించారు.. ప్లాస్టిక్ ముప్పు నుంచి మానవాళిని రక్షించడం కోసం.. పర్యా వరణాన్ని పరిరక్షించడం కోసం పాత నగరంలో ఉన్న.. వివేకానంద సంస్థ పెద్ద ఎత్తున వస్త్ర సంచులను సిద్ధం చేస్తోంది. కూరగాయల మార్కెట్ల వద్ద, దుకాణాల సముదాయాల వద్ద.. ఈ వస్త్ర సంచులను ఉచితంగా పంపిణీ చేస్తారు. వివేకానంద సంస్థ మహిళా సభ్యులు సేవా దృక్పథంతో..వస్త్ర సంచులను స్వంతంగా కుట్టి పంపిణీకి సిద్ధం చేస్తున్నారు. పంపిణీకి సిద్ధం చేసిన వస్త్ర సంచులను ఆయన పరిశీలించారు. పాత వస్త్రాలను పారవేయ కుండా.. వాటితోనే నూతన వస్త్ర సంచులు తయారు చేయాలని మహిళా సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చిన్న శీను, సూరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు

## రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా

### రాష్ట్ర బీసీ యువసేన అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందుకున్న అనచంద్ర ప్రసాద్



విశాఖపట్నం : హైదరాబాదులో బీసీ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు నెంబర్ ఆఫ్ పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు మాన్యశ్రీ ఆర్ కృష్ణయ్యగారు నూత నంగా రాష్ట్ర బీసీ యువసేన అధ్యక్షులుగా అనచంద్ర ప్రసాద్ ని నియమిస్తూ నియా మక పత్రాన్ని వారికి అంద జేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య గారు మాట్లాడుతూ అనచంద్ర ప్రసాద్ గత కొన్ని సంవత్సరాల నుండి బీసీల, ఎంబిసి లు మరియు సంచార జాతుల కోసం విశేషంగా కృషి చేసినందుకు వారిని అభినంది స్తున్నానని అన్నారు ఇలాంటి వారికి మరెన్నో ఉన్నత స్థాయి అవకాశాలు కల్పించడం వల్ల వారి సేవలు బీసీల పట్ల చిత్తశుద్ధిగా పని చేస్తారని ఆశిస్తూ ఆంధ్రప్రదేశ్ లో బీసీలను,యువతను చైతన్యం చేయవలసిందిగా అనచంద్ర ప్రసాద్ కి బాధ్యతలు అప్పగిస్తునానని వారు సద్వినియోగం చేసుకోవాలని, అనేక బీసీ, బీసీ యువత ఎం బి సి సమస్యల కోసం వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా అనచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మీరిచ్చిన ఆదేశాల్ని సూచ పాటిస్తానని వారి అభివృద్ధికి బీసీలను సంఘటితం చేసి వారి సమస్యలు పరిష్కరించే దిశగా తమ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వారి అభివృద్ధికి బీసీల పట్ల మీ ఆశయ సాధన కోసం పనిచేస్తానని,మా వర్గాల వారికి ఇంత ఉన్నత అవకాశం ఇచ్చినందుకు జీవితాంతం రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతతో కూడుకున్న నమస్కారాలు చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్ ని, రాష్ట్ర యువసేన సెక్రెటరీగా ముత్రకేర్ పండుని నియమించారు రాష్ట్ర బీసీ యువసేన నాయకులకు పలువురు బిసి నాయకులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుజ్జా కృష్ణ జాతీయ సంక్షేమ సంఘం కన్వీనర్, ఎంబీసీ స్టేట్ నాయకులు సురేష్ గారు, రాష్ట్ర బీసీ నాయకులు కిరణ్ కుమార్, తెలంగాణ బీసీ నాయకుడు ధర్మారావు, బిల్డర్ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేసుపూడి రమణకు ఘన సన్మానం



సబ్బవరం (విజయభాను న్యూస్ : మండలంలోని ఇరు వాడ పంచాయితీ శివారు గణపతి నగర్ కు చెందిన రేసుపూడి రమణ అనకాపల్లి పార్లమెంట్ టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక యిన సందర్భంగా సంపత్ వినా యక యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అభి నందన సభ నిర్వ హించారు.ఈ సభకు మండల టీడీపీ అధ్య క్షులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు అధ్యక్షత వహించగా, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ టీడీపీ పార్టీ అభివృద్ధి కి నిర్విరామంగా కృషి చేసిన నిత్యకృషీవలుడు రేసుపూడి రమణ అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గణపతినగర్ ను మోడల్ విలేజ్ గా మార్చిన ఘనత రేసుపూడి దేనన్నారు.ఆయన సేవలను గుర్తించి టీడీపీ పార్టీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గా పదవీ ఇవ్వడం జరిగిందన్నారు.ముమ్మందు పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అభినందించారు. అంతకు ముందు పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం రేసుపూడికి దుశ్శాలువా కప్పి పూలమాలతో ఘన సత్కారం చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బార్నికాన బాబురావు, కోటాన అప్పారావు, దొడ్డి సూర్యప్రకాష్,బోకం సత్యనారాయణ,గండి దేముడు, సబ్బవరం సర్పంచ్ దెడ్డము ప్రసాదరావు, అమరపిని నర్సింగరావు, గవర అప్పారావు, గవర సత్యనారాయణ,గవర అప్పల నాయుడు, ఆకుల గణేష్, దాడి కన్నం నాయుడు పలువురు సర్పంచులు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నేతలు



సబ్బవరం (విజయభాను న్యూస్) : నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన స్థానిక తహసీల్దార్ బి. సత్య నారాయణ కు సబ్బవరం మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ మండల లక్ష్మణరావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పల్లా కృష్ణ, మండల వైసీపీ మహిళ అధ్యక్షురాలు బంతికోళ్ల పద్మ లు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మేజర్ పంచాయితీలో సమస్య లను తహసీల్దార్ కు వివరించారు.దీనికి స్పందించిన తహసీల్దార్ లిఖిత పూర్వకంగా దరఖాస్తు అందజేయమని సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు టి. శేఖర్, చిత్రాడ శ్రీను, గొర్లి శ్రీనివాస్, బి. రామకృష్ణ, కొల్లి కృష్ణ, సబ్బవరపు శివ, దెడ్డం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షుల నియామకాలు

## రాష్ట్ర బీసీ సంఘ అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై

## సంఘ సభ్యులకు ఉచిత ఇన్స్యూరెన్స్ బాండ్‌లు పంపిణీ





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా ఉత్తర నియోజకవర్గం వర్కింగ్ ప్రెసి డెంట్ దాడి అన్నపూర్ణ అధ్యక్షతన ఉత్తర నియోజకవర్గం బీసీ సంఘం కార్యా లయంలో ఉత్తర నియోజకవర్గం సంబంధించిన వార్డ్ అధ్యక్షుల నియమకాలను అలాగే సంఘం సభ్యులకు ఉచిత ఇన్సూరెన్స్ బాండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ హాజరయ్యి నియమకా పత్రాలను ఉచిత ఇన్సూరెన్స్ బాండ్లను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ...మా యొక్క ఈ బీసీ సంఘం ఇప్పటి ఏడు జిల్లాల్లో పటిష్టంగా ఉందని ప్రతి నియోజకవర్గంలో నియోజక వర్గ అధ్యక్షులను నియమించుకోవడం కూడా జరిగిందని ఇప్పుడు ప్రతి నియోజకవర్గంలో ఉన్న వార్డులను వార్డు స్థాయి అధ్యక్షులను నియమించుకుంటున్నామని వీరి ద్వారా వార్డు స్థాయిలో బీసీలు యొక్క అవసరాలను తీర్చుకోవడానికి వీలుంటుందని సంఘానికి సంస్థా గతంగా బలోపేతం జరుగుతుందని తెలియజేశారు ఉత్తర నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఇప్పటికే మా బీసీ సంఘంనుండి కేవలంఇన్సూరెన్స్‌లే కాకుండా వారి సమస్యలను కూడా సంఘం కోర్ కమిటీ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఇప్పుడు వార్డ్ అధ్య క్షులు నియమించుకున్నాం కాబట్టి వారి ద్వారా మరింత సేవ చేసే అవకాశం కలుగుతుందని తెలియజేశారు ఈ సందర్భంగా 43 వ వార్డు అధ్యక్షులుగా పి సుశీల 56 వార్డ్ అధ్యక్షులుగా వై సరస్వతి 27 వార్డ్ అధ్యక్షులుగా బి.చంద్రకళ 14 వార్డ్ అధ్యక్షులుగా ఎస్ వెంకటేశ్వర రావు 26 వార్డ్ అధ్యక్షులుగా పి కృష్ణవేణి కార్యదర్శిగా బి భాగ్యలక్ష్మి ఉత్తర నియోజకవర్గం ప్రధాన కార్య దర్శిగా ఎస్ ఈశ్వరరావు కార్యదర్శిగా కే శ్రీకర్ నిర్వహణ కార్య దర్శిగా కే మహాలక్ష్మి నియమిస్తూ నియమకా పత్రాలను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారు సిహెచ్ వెంక టేశ్వరరావు సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కోటా రమేష్ సంఘం పార్లమెంట్ కమిటీ కార్యదర్శి పి సత్య నారాయణ చారి సంఘం ఇంచార్జ్ కే కాత్యాయని డి.రాందేవ్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ చిరంజీవి జిల్లా నాయకులు కొణతాల రాధా కర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేములవలస లో అధ్వానంగా డ్రైనేజీ

## పట్టించుకోని ఎన్‌హెచ్‌ఏ సిబ్బంది

ఆనందపురం(విజయభాను న్యూస్): జాతీయ రహదారి విస్తరణలో భాగంగా వేములవలస కూడలిలో ప్రయాణికులు ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవలస కూడలిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో వర్షాలు పడేటప్పుడు నీరు గ్రామంలోకి చొచ్చుకొని కొని రావడం తో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వేములవలస పూల మార్కెట్ నుంచి వెల్లంకి ఎస్బిఐ బౌండరీ వద్ద గల కాలువ వరకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు చేయాలని అలాగే బ్లాక్ టాప్ సర్వీస్ రోడ్డు వెయ్యాలని ఆయన కోరారు. అదేవిధంగా రోడ్డు విస్తరణలో భాగంగా షాపులు కోల్పోయిన చిరు వ్యాపారస్తులకు స్థలాలు కేటాయించాలని, మినీ బస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఆయన నేషనల్ హైవే ఆధారిటీ అధికారులకు వినతి పత్రం అందజేసామని తెలిపారు.

# అత్యాచార కేసులో నిందుతునికి 7ఏళ్ళు జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : అత్యాచార కేసులో నిందుతునికి జైలుశిక్ష తో పాటు, జరిమానా విధిస్తూ జిల్లా సెవన్ అడిషనల్ సెషన్స్ జడ్జి ఆనంది తీర్పు ఇచ్చినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ సి.ఐ కె.లక్ష్మణమూర్తి తెలిపారు.

ఆయన ఇచ్చిన వివరాలు ప్రకారం...

భీమిలి మండలం,తాటితూరు కల్లాలకు చెందిన కనకల కృష్ణ 2018 లో అత్యాచారం నేరం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఈ మేరకు నిందితునికి గురువారం 7ఏళ్ళ కఠిన కారాగారశిక్షతో పాటు,రూ. 2,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు.

అడిషనల్ ప్రాస క్యూటర్ ఎం.ఎస్ శైలజాదేవి, మహిళా కానిస్టేబుల్ జి. సుజాత కోర్టులో హాజరయ్యారనీ చెప్పారు.

# బాలసధనంలో పుస్తకాలు పలకలు పంపిణీ

- ఆనందనిలయంలో కాస్మెటిక్స్ అల్పాహార పదార్థాలు పంపిణీ
- ప్రముఖ వైసీపీ నాయకులు గుడబండి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు




అనకాపల్లి జిల్లా (నర్సీపట్నం) : పట్టణంలోని పలు హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, పల కలు, వారికి అవసరమైన కాస్మెటిక్స్ ఉచితంగా పంపిణీ జరిగింది. ఇవన్నీ ప్రముఖ వైసిపి నాయకులు గుడ బండి నాగేశ్వరరావు (జిఎన్ఆర్)జన్మదిన వేడుకలు సందర్భంగా అభిమానులు పంపిణీ చేపట్టారు. ముందుగా బీసీ కాలనీలో ఉన్న బాలసదనంలో బాలికలకు పలకలు, పుస్తకాలు, పెన్నులు, బలపములు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పెదబొడ్డేపల్లిలోని ఆనందలయం లో కాస్మెటిక్స్ తో పాటు అల్పాహార పదార్థాలను వారికి అందించారు. కార్యక్రమాలను విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పలరాజు, దళిత నాయకులు యాదగిరి దాసు తదితరులు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మళ్ళ గణేష్, రాష్ట్ర డైరెక్టర్ చోటి, యూత్ అధ్యక్షులు ప్రసాదు, వార్డు కౌన్సిలర్లుతో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. చదువే ఆయుధంగా విద్యార్థినీ, విద్యార్థులు ముందుకు పయనించాలని తద్వారానే భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు.

# వాల్యుయేషన్లో టెక్నో-లీగల్ సమస్యలపై ఒకరోజు సెమినార్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నంలోని కాకతీయ కన్వెన్షన్ సెంటర్లో అసోసియేషన్ ఆఫ్ ప్రొఫెషనల్ వాల్యూయర్ ఒక రోజు సెమినార్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ నలుమూలల నుండి వాల్యూ యర్లు ప్రొఫెషనల్ వాల్యూయర్లు సెమినార్కు హాజ రయ్యారు. బ్యాంక్ ఆఫ్ బరోడా రీజినల్ హెడ్ వైవిఎస్ కోటేశ్వరరావు అసోసియేషన్ తాజా అభివృద్ధి మూల్యాం కనంపై అవగాహన కల్పించడాన్ని అభినందించారు. శ్రీ బి మన్మధ రావు, ఏ జి ఎమ్, ఎస్ బి ఐ మాట్లాడుతూ ప్రాపర్టీ మార్కెట్ విలువలను ఎప్పటికప్పుడు అన్ని బ్యాంకర్ ల కు అందుబాటులో ఉండే విధంగా వారి వెబ్ సైట్ లలో పొందు పరిచి ఉంచాలని వాల్యూయర్స్ అసోసియేషన్ను కోరారు. సి. రంజన్ దాష్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ ఈ సమావేశానికి హాజరై ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నివేదికలను రూపొందించేటప్పుడు నిర్దేశించిన విధానాన్ని అనుస రించాలని వాల్యూయర్లం దరికీ సలహా ఇచ్చారు మరియు మీ వృత్తిపరమైన అసైన్మెంట్లను చేస్తున్నప్పుడు ఏదైనా అవినీతి చోటు చేసుకుంటే సీబీఐకి తెలియజేయాలని సభ్యులను కోరారు. శ్రీ ఎన్ కే రాజకుమార్ బెంగుళూరు నుండి వచ్చిన ఒక సీనియర్ వాల్యూయర్ వాల్యుయేషన్స్ యొక్క సాంకే తిక చట్టపరమైన అంశాల గురించి వివ రించారు. వాల్యుయేషన్ రంగంలో తాజా పరిణామాలు. అసోషియేషన్ ఆఫ్ ప్రొఫెషనల్ వాల్యూయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ రామగోపాల్, సెక్రటరీ ఆర్ రామకృష్ణారావు మరియు అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఐ ఎన్ ఎల్ ప్రసాద్ పాల్గొని ఆర్థిక సంస్థకు ఆస్తి మదింపు చేసేటప్పుడు వాల్యూయర్లు ఎదుర్కొనే సమస్యల గురించి మరియు కేసులకు సంబంధించిన చాలా సమస్యల గురించి చర్చించారు.

# విశాఖలో ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా 115వ వ్యవస్థాపక దినోత్సవం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :బ్యాంక్ ఆఫ్ బరోడా 115వ వ్యవస్థాపక దినోత్సవం విశాఖలో ఘనంగా నిర్వహించారు.శనివారం విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏ ఎస్ రాజా బ్లడ్ బ్యాంకు సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది,ఖాతాదారులు అధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. ఈ సంద ర్భంగా ప్రాంతీయాధికారి వైవీఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ బ్యాంకు అభివృద్ధిలో భాగమైన వినియోగదారులకు, సిబ్బందికి వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.బ్యాంకుల ప్రాధాన్యత పెరిగిన ప్రస్తుత తరుణంలో తమ బ్యాంక్ ఖాతాదారు లకు అత్యుత్తమ సేవలు అందిస్తోందని తెలిపారు.సామాన్యులకు సైతం బ్యాంకు సేవలను అందించేందుకు తమ సిబ్బంది ఎంతగానో కృషిచేస్తున్నారన్నారు. బ్యాంకింగ్ రంగంతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా గత మార్చ్ 2022 వరకు పదహారు లక్షల కోట్ల రూపాయల వ్యాపారం చేశామన్నారు. హైదరాబాద్ జోన్ పరిధిలోనికి వచ్చే తమ ప్రాంతీయ కార్యాలయం ద్వారా నాలుగువేల ఒక వంద కోట్ల రూపాయలు రుణంగా అందచేసినట్లు తెలిపారు.రిటైల్ రంగం ద్వారా పద్నాలుగు వందల కోట్లు, వ్యవసాయరంగానికి పదకొండువందల కోట్లు,కార్పొరేట్ రంగానికి తొమ్మిది వందల కోట్ల రూపాయలు రుణంగా అందించినట్లు తెలిపారు.అదే సమయంలో రెండువేల ఒకవంద కోట్ల రూపాయలు డిపాజిట్ ల రూపంలో సేకరించినట్లు తెలిపారు.మొత్తంగా ఆరువేల రెండువందల ముప్పై ఏడూ కోట్ల రూపాయల వ్యాపారం చేసినట్లు కోటేశ్వర రావు తెలిపారు.విశాఖ ప్రాంతీయ కార్యాలయం పరిధిలో నలభై బ్రాంచీలు పనిచేస్తున్నట్లు అయన వివరించారు.వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ప్రాంతీయ కార్యాలయం పరిధి అన్ని బ్రాంచీలలో అనాధ శరణాలయాలు,వృద్ధుల శరణాలయాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.ఈనెల ఇరవైన పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా బీచ్ రోడ్ లో 2కే వాక్ దాన్ నిర్వహిస్తున్నామని ప్రకటించారు.అదేరోజు ప్లాస్టిక్ రహిత విశాఖకు మద్దతుగా గుడ్డ సంచులు పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు డిప్యూటీ రీజనల్ మేనేజర్ యూ బాబూజీ రావు,మెయిన్ బ్రాంచ్ మేనేజర్ ఏ వీ భాస్కరం తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలపై పేరులేని పదవులు ఎందుకు...

## అధికార పార్టీలో ఉండి అవమానాలా....




అచ్యుతాపురం (విజయభాను న్యూస్). : అభివృద్ధిలో భాగంగా గ్రామాలలో నిర్మాణాలు చేపట్టిన భవనాల శిలాఫలకాలపై నాయకుల పేర్లు లేకపోతే అటువంటి పదవులు ఎందుకని ప్రజలచేత ఎన్నుకోబడిన నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . సిఎస్అర్ పథకంలో (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) భాగంగా శనివారం మండలంలో పలు




గ్రామాలలో ఏషియన్ పెయింట్స్ సహకారంతో సామాజిక మరుగుదొడ్లు, ఆర్ఓ ప్లాంట్ లను ఏర్పాటు చేసింది. శనివారం వీటిని ప్రారంభించేందుకు భవనాలుపై శిలా ఫలకాలు ఏర్పాటు చేశారు.

అయితే ఈ శిలాఫలకాలపై జెడ్పీటీసి, ఎంపీటీసీలు పేర్లు లేవు. దీంతో ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులకు గుర్తింపు లేనప్పుడు ఆ పదవులు ఎందుకని, అధికార పార్టీలో ఉండి అవమానాల అని నాయకులు వాపోతున్నారు.

# పవిత్రోత్సవాలలో భాగంగా వెంకన్నకు విశేష పూజలు



అనకాపల్లి విజయభాను... దేవదాయ ధర్మాదాయ శాఖ ఆద్వర్యంలో స్థానిక దేవుడు గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవం శనివారం ముగింపు దశకు చేరుకుంది. ఈ సందర్భంగా, స్వామివారి సుప్రభాత సేవ, వసంతోత్సవం, శ్రీవారి చక్రస్నానము, పూర్ణాహుతి, కుంభాభిషేకం, అష్టోత్తర శతకలశ సహస్రకలశ, మహా కుంభాభిషేకం, స్వామివారికి లక్ష తులసి కుంకుమార్చన, శ్రీవారు దర్బార్ సేవ, శ్రీ వాసవి ప్రార్థన గీత మహిళా సమాజం వార్చే, భగవద్గీత పారాయణం,ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జీవి రమాబాయి, ఆలయ అర్చకులు పులఖండంగిరిబాబు, పులఖండం విజయబాబు, అధిక సంఖ్యలో భక్తులు, స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కింజరాపు అచ్చంనాయుడును కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు




మాధవధార(విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,టెక్కలి నియోజకవర్గం శాసన సభ సభ్యులు కింజరాపు అచ్చంనాయుడును శనివారం నాడు నగరంలో ఉత్తర నియోజకవర్గంనకు సంబందించిన పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కలిసారు.ఇందులో భాగంగా 50వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ కింజరాపు అచ్చంనాయుడును కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు. వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై కింజరాపు అచ్చంనాయుడుతో సనపల ముచ్చటించారు. రాష్ట్రములో త్వరలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టబోతుందని ఈ సందర్బంగా కింజరాపు అచ్చంనాయుడు వరప్రసాద్ తో ముచ్చటించారు.వార్డులో ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికార పార్టీ నాయకులపై ప్రజలకు విశ్వాసం కోల్పోయిందని అచ్చంనాయుడును అన్నారని సనపల తెలిపారు.

ఈ కార్యక్రమంలో గొర్ల అప్పారావు, తాతినేని శ్రీనివాసు,మధు, జాన్ మురళి,బండారు అప్పారావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం లో
# జూలై 29 నుండి వచ్చే ఆగస్టు 27 వరకు శ్రావణలక్ష్మీ ప్రత్యేక పూజలు

## ధర్మకర్తల మండలి 6 వ సాధారణ సమావేశం
## శ్రావణ మాస ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లపై పలు నిర్ణయాలు



విశాపట్నం (విజయభాను న్యూస్) : ఉత్తరాంధ్ర కల్పవల్లి కోరిన వరాలు ఇచ్చే అమ్మవారు తల్లి విశాఖ పాతనగరం బురుజుపేట కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల జూలై 29 నుండి వచ్చే ఆగస్టు 27 వరకు శ్రావణ లక్ష్మి ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఈనెల జూలై 16వ తేదీ శనివారం శ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సమావేశ మందిరంలో శ్రావణ మాస పూజలు విజయవంతంగా నిర్వహించడానికి 6వ సాధారణ సమావేశం ట్రస్ట్ బోర్డు పాలకవర్గం సభ్యులు నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రావణమాసంలో నిర్వహించే శ్రావణ లక్ష్మీ ప్రత్యేక కుంకుమ పూజలు, లక్ష్మీ హెూమం అత్యంత వైభవంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా నిర్వహించుటకు ఆమోదించడం జరిగింది. భక్తులకు ఉచితంగా సామూహిక శ్రావణ లక్ష్మీ పూజలు శ్రావణమాసం ఆఖరి శుక్రవారం నిర్వహించుటకు నిర్ణయించడమైనది. శ్రావణ మాస పూజ ఉత్సవాలు నిమిత్తం ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. శ్రీ అమ్మవారి దేవ స్థానంలో ప్రతి పూజల వివరములు, ఇతర సమాచారం భక్తులకు తెలియ జేయుటకు బోర్డులు అమర్చుటకు ట్రస్ట్ బోర్డు సమావేశంలో నిర్ణయించారు. శ్రీ అమ్మవారి దర్శనముకు విచ్చేయు వృద్ధులు, వికలాంగులకు వీల్ చేయిర్ లో దర్శనము చేసుకొనుటకు వీలుగా ఉడే ర్యాప్ ఏర్పాటు చేయుటకు , శ్రీ అమ్మవారి గోశాల అంబికబాగ్ నందు లేడ్ లైట్లు ఏర్పాటు చేయుటకు , అన్నదానము బిల్డింగ్ ప్రక్కన పార్కింగు స్థలంలో మొదటి అంతస్థు నందు శ్లాబు వేయుటకు , ప్రసాదం కౌంటర్ల దగ్గర, క్యూ కాంప్లెక్స్ దగ్గర స్టెయిన్ లెస్ స్టీల్ క్యూలైన్లు ఏర్పాటు చేయుటకు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించారు. ధర్మపదం కార్యక్రమములో భాగముగా శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవ స్థానం దత్తత దేవాలయము నందు ప్రతి శనివారము సాయంత్రము సాంస్కృ తిక కార్యక్రమములు నిర్వహించుటకు నిర్ణయించినందున సాంస్కృతిక కార్యక్రమలలో పాల్గొనుటకు ఆశక్తి గల వారు కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం కార్యాలయములో సంప్రదించవలెనని కళాకారులకు, కళా సంఘా లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్య నిర్వహణాధికారి కె.శిరీష, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె . సింహాచలం, ధర్మ కర్తలు బొదిలపాటి సత్య రూపవాణి , ఏం.అశోక్ కుమార్ , బి. వెంకటరత్నం , బి.అనురాధ , ఎస్ . సతీష్, వి.మారుతి ప్రసాద్ , ఎన్.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం , ఎస్ . సురేశ్ ప్రత్యేక ఆహ్వానితులు ఏ.వి. రామకృష్ణ రావు , జి.ప్రకాష్, ఎక్స్ - అఫీసియో మెంబర్ కె. శ్రీనివాస్ శర్మ , ఆలయ సహాయ కార్యనిర్వ హణాధికారి వి.రాంబాబు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు సి.హెచ్.వి. రమణ , సహాయ ఇంజనీరు కె.ఎస్.ఎన్ . మూర్తి , పర్యవేక్షకులు కె.పద్మజ హాజరయ్యారు.

# జగనన్న విద్యా కానుక..
# నిరుపేదల పాలిట గొప్పవరం



పరవాడ (విజయభాను న్యూస్) : మేజర్ పంచాయితీ పరవాడ గ్రామం బి.సి కాలనీ మండల పరిషత్ ప్రాధిమిక పాఠశాల లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న విద్యా కనుక వరుసగా మూడో ఏడాది కార్యక్రమాన్ని పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించి, పిల్లలకు విద్య కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మాట్లా డుతూ దేశ చరిత్రలోనే ప్రప్రథమంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేం దుకు అమ్మఒడి, నాడు-నేడు ,జగనన్న గోరుముద్ద,వసతి దీవెన తదితర పథకాల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు, అందులో భాగంగానే విద్యార్థుల కోసం మన ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం జగనన్న విద్య కానుక అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 47,40,421 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ.931.02 కోట్ల ఖర్చుతో విద్యా కానుక కిట్ల అంద చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ విద్యాశాఖ అదికారిణి ఎమ్ సునీత, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు , వై.సి.పి నాయకులు పైల అప్పారావు, పరవాడ 3 వ వార్డు మెం బెర్ పైల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర అటవీ,పర్యావరణ మంత్రిత్వశాఖ నూతన అటవీ సంరక్షణ నిబంధనలు మార్పు చేసి
# గిరిజనులకు అడవినుండి దూరం కాకుండా కాపాడాలి : సీపీఎం



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) టవి,పర్యావరణ నిబంధనలు మార్పుచేసి ఏజెన్సీ ప్రాతంలో గిరిజనులకు హక్కుగా ఉన్న పేసా,అటవిహక్కులు చట్టానికి అధికారలు లేకుండ చేసి గిరిజనులకు అడవి నుండి గెంటివెయ్యడం పట్ల సీపీఎం తీవ్రంగా ఖండిస్తుంది కేంద్ర బీజేపీ ప్రభుత్వం నూతన అటవీ,పర్యావరణ నిబంధనలు మార్పు చేసి ఏజెన్సీలోని అపారమైన సహజవనరులు కార్పొరేట్స్ సంస్థలకు అప్పగించే కుట్ర ను గిరిజన ప్రజలు వ్యతిరేకించాలనీ గిరిజన ప్రాంతాల్లో అడవులను కార్పొరేట్ శక్తులను అప్పగించుటకు కేంద్ర ప్రభుత్వం అడవి,పర్యావరణ నిబంధనలు మార్చి గిరిజనులకు అడవినుండి శాశ్వతంగా దూరం చేసే కుట్రను సీపీఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందనారు ఏజెన్సీలో పేసా,అటవిహక్కులు చట్టం ప్రకారం గ్రామసభ అనుమతి లేకుండా మైనింగ్,బారి ప్రాజెక్టులు నిర్మాణం,ప్రయివేటు సంస్థలకు అడవులు ఇవ్వడం సాద్యం కానందున బీజేపీ ప్రభుత్వం అడవి,పర్యావరణ నిబంధనలు మార్పులు సేస్తుందనారు అరకువేలి మండలంలో జరిగిన సీపీఎం సమావేశంలో సీపీఎం రాష్ట్రకార్యాదర్శి వర్గ సభ్యుడు కిల్లోసురేంద్రహాజరై ఈ సందర్బంగా మాట్లాడుతూ

రాజ్యాంగంలోని ఏజెన్సీ ప్రాంతంలో 5 వ షెడ్యూల్ ప్రకారం భూమి, అడవులు, సహజవనరులపై గిరిజనులకు సర్వహక్కులు కలిగియున్నదనారు ఏజెన్సీలోని అడవులు, సహజ వనరులను ప్రయివేటు సంస్థలకు అప్పగించుటకు కేంద్ర బిజెపి ప్రభుత్వం అడవి,పర్యావరణ నిబంధనలు మారుస్తోంది కొత్తనిబందనలు వలన గిరిజనులు, అడవి,భూమి హక్కులు లేకుండ దూరం అవుతారని తక్షణమే కేంద్ర ప్రభుత్వం అటవీ,పర్యావరణ నిబంధనలు మార్చకుండ గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకె అడవులపై పూర్తి అధికారం ఉన్న గిరిజన, హక్కులు, చట్టాలు రక్షణకు చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తుందనారు ఈ కార్యక్రమంలో సిపిఎం అరకువేలి మండలకార్యదర్శి కె.రామారావు, మండలనాయకులు కె రామన్న తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతుల అభివృద్ధికి హెరిటేజ్ కృషి
## డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పాడిరైతుల అభివృద్ధికి హెరిటేజ్ డెయిరీ కృషి చేస్తుందని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు .శనివారం ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో మేనేజర్ కూండ్రపు శేషు హెరిటేజ్ డెయిరికి పాలు సరఫరా చేస్తున్న 152 మంది పాడిరైతులకు ఏరువాక బోనస్ 8.65 ఎనిమిది లక్షల 65 వేలు రూపాయలు పంపిణీ చేశారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ లో పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడిరైతు పశువుకు కృత్రిమ గర్భధారణ రాయితీపై రూ. 50 లకు అదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ జన్మించుటకు) రాయితీపై 500 రూపాయలకు చేస్తున్నట్లు తెలిపారు . హెరిటేజ్ డెయిరీలో సభ్యత్వం ఉన్న పాడిరైతుకు యాక్సిడెంట్లో మరణించిన ట్లయితే రెండు లక్షల రూపాయలు అదేవిధంగా సహజంగా మరణిస్తే 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో పాలసంఘ అధ్యక్షుడు శంకర్రావు , పాడిరైతులు అప్పలనాయుడు , దేవుళ్ళు , పైడయ్య , జంపు నాయుడు , రవి, శేషు , బాబూజీ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు ముమ్మరం



అనకాపల్లి విజయభాను న్యూస్ : రానున్న కాలంలో మంజూరైన ఎంపీ నిధులతో పనులు ముమ్మరం చేస్తానని, అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి అన్నారు. స్దానిక వివేకానంద హాలులో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకర్లతో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడుగురు శాసన సభ్యులు సంపూర్ణ సహకారం అందిస్తు న్నారని మూడు సంవత్సరాల కాలంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింధన్నారు. బొజ్జన్న కొండకు నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలో పనులు ప్రారంభమవు తాయన్నారు. అలాగే ఏటి కొప్పక లక్క బొమ్మల పరిశ్రమకు కొండ కర్ల ఆవకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. గోవా సుగర్ ఫ్యాక్టరీ అబివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పార్లమెంట్ సభ్యురాలు నిధులతో అంతర్గత రోడ్లు, చెరువులు, బోర్లు వంటివి, నిర్మాణం చేయడం జరిగిందన్నారు. రెండేళ్లపాటుకోవిడ్, ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అందరి సహకారంతో చేయాల్సిన పనులన్నీ చేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి అలాగే విశాఖ కేజిహెచ్ అభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పేదలకు అందేలా చొరవ తీసుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మూడు సంవత్సరాల కాలంలో తాను చేపట్టిన పనులను వివరించారు. రానున్న రెండేళ్ల కాలం కూడా, చేపట్టబోయే పనులను తీసుకోబోయే చర్యలను తెలిపారు. అనకాపల్లితో పాటు, విశాఖ రాష్ట్ర సమస్యలపై అనేక సార్లు పార్లమెంట్లో ప్రశ్నించడం జరిగిందన్నారు. భవిష్యత్లో కూడా అదే స్దాయిలో తన చొరవ ఉంటుందని వివరించారు. ఇక నెల నెల కార్యకర్తలో సమావేశమవుతానని, వారు సూచనలు సలహాలు తీసుకుని, ముందుకు వెళ్తానని, పేర్కొన్నారు. తనకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి దన్యవాదాలు తెలియ జేసారు. ముందు ముందు ఇదే స్దాయిలో సహకరిం చాలన్నారు. ఈసమావేశంలో పార్టీ నాయకులు, డాక్టర్ విష్ణుమూర్తి, అనకాపల్లి పట్టణ వైసీపీ ప్రదాన కార్యదర్సి సూరిశెట్టి రమణ అప్పారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రమేష్ లాంటి శిల్పిని కోల్పోవడం తీరని లోటు



అనకాపల్లి విజయభాను న్యూస్ : చేయి తిరిగిన మంచి శిల్పి రమేష్ లాంటి యువ కళాకారున్ని కోల్పోవడం దురదృష్టకరమని ఆయన లేని లోటు కళాకారుల సంఘానికి పూడ్చలేనిదని పట్టణానికి చెందిన పలువురు శిల్పులు అన్నారు. శనివారం స్దానిక గవరపాలెం పార్క్ జంక్షన్లో రమేష్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడారు. రమేష్లో అద్బుతమైన కళ, నైపుణ్యం ఉన్నాయని, ఆనతి కాలంలోనే రాష్ట్రంలోనే మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని అన్నారు. చిన్న వయసులోకి మృతి చెందిన రమేష్ కుటుంబానకి తామంతా అండగా ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో...

పీలా నాగేశ్వరరావు, కొణతాల పూర్న చంద్రరావు, పొలమరశెట్టి చందు, దాడి రవి, కాండ్రేగుల నాయుడు, పండూరు సత్యనారాయణ, పెంటకోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరం

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : భీమిలి మండలం, రాజుల తాళ్ళవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎ. మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో మండలం లోని సింగనబంద గ్రామంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధులుగా భీమిలి జడ్పీటీసీ గాడు వెంకటప్పడు,సర్పంచ్ గాడు వెంకట నారాయణ, గ్రామ సెక్రటరీ ఎన్.కె.సి.వై ప్రసాద్ పాల్గొన్నారు. వైద్యులు మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో

వైద్యులు డా. హెబ్సిబా, ఎంపిహెచ్ ఈ ఓ రాజ్ కుమార్,డిపిఎంఓ జె. భీమేశ్వర్రావు, ఎంపిహెచ్ఎస్ రవిబాబు లు గ్రామంలో 129 మందికి చికిత్సలు నిర్వహించి మందులు ఇచ్చారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# యువతలో వృత్తి నైపుణ్యాలు పెంచే దిశగా వర్సిటీల కృషి

## గీతం13వ స్నాతకోత్సవంలో ఐసిసిఆర్ అధ్యక్షుడు సహస్రబుదే






అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు బంగారు పతకాలను స్నాతకోత్సవంలో అందజేసారు. గీతం బయోకెమిస్ట్రి మరియు బయోఇన్ఫర్మేటిక్స్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ చల్లా సురేఖకు అత్యుత్తమ పరిశోధక అవార్డును అందజేశారు.

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవాన్ని శనివారం తేది: సంప్రదాయ రీతిలో నిర్వహించారు. స్నాతకోత్సవానికి భారత ప్రభుత్వ సాంస్కృతిక సంబంధాల విభాగం ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసిసిఆర్) అధ్యక్షుడు డాక్టర్ వినయ్ ప్రభాకర్ సహస్రాబుదే ముఖ్యఅతిధిగా హజరయ్యారు. దేశ యువతలో వృత్తి నైపుణ్యాలను పెంచి ఉపాధి అవకాశాలతో పాటు నైపుణ్యం గల మానవ వనరులను తయారు చేసే దిశగా ఉన్నత విద్యాలయాలు తమ భవిష్య ప్రణాళికలలో మార్పులు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఎన్ని ఉన్నప్పటికీ వ్యవస్థలను, సంస్థలను సమర్ధంగా నడిపే నాయకులను తయారు చేయులేక పోవడం ప్రధాన లోపమని డాక్టర్ సహస్రబుదే అభిప్రాయపడ్డారు. లీడర్‌షిప్ సైన్స్, ఇనిస్టిట్యూషన్ బిల్డింగ్ సైన్స్, యూనివర్సిటీ మేనేజ్‌మెంట్, అర్బన్ ప్లానింగ్, ఇంటర్ పర్సనల్ కమ్యూనికేషన్ వంటి అంశాలపై ప్రత్యేక కోర్సులు అవసరమని ఆయన అభిప్రాయబడ్డారు. పి.హెచ్‌డి పరిశోధనలు కాపీల నుంచి బయట పడాలని గైడ్ ప్రొఫెసర్లు నిజమైన మేధకు పదును పెట్టాలని సూచించారు. భారత ప్రభుత్వ నూతన విద్యా విధానం (ఎన్.ఇ.పి) సృజనాత్మకతను వెలికితీసేదిగా ఉందన్నారు. భారతీయ విద్యాలయాలు తమ స్వశక్తి పై ఆత్మనిర్భర్ విద్యాసంస్థలుగా ఎదగాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ కోవిడ్-19 కారణంగా గడిచిన నాలుగు సంవత్సరాలు విద్యారంగం పెను సవాళ్ళను ఎదుర్కొందని వాటిని దృష్ఠిలో ఉంచుకుని బోధనా విధానాలలో పలు సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. విద్యార్ధులు నిరంతర సాధకులుగా ఎప్పటికప్పుడు విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కురసెరా మాద్యమం ద్వారా ఈ ఏడాది 25 వేల ఆన్‌లైన్ కోర్సులకు లైసెన్స్ తీసుకోనున్నామని వెల్లడించారు. ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయంగా తీర్చి దిద్దడానికి అవసరమైన ప్రతి విభాగంలో సంస్కరణలు తీసుకువస్తున్నట్లు తెలిపారు.

గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ జయశంకర్ ఇ.వారియర్ మాట్లాడుతూ గీతం ద్వారా అందిస్తున్న 200కు పైగా యుజి, పిజి మరియు పిహెచ్‌డి కోర్సులలో దాదాపు 23వేల మంది విద్యార్ధులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని తెలిపారు. గీతం ద్వారా గత ఏడాది 3వేల మందికి పైగా విద్యార్ధులకు ఉద్యోగావకాశాలు లభించాయని తెలిపారు. యువ పరిశోధకులను ప్రోత్సహించడానికి గీతం సీడ్ గ్రాంట్ పేరిట ప్రత్యేక నిధుల కేటాయింపు చేస్తున్నామని తెలిపారు. కేంధ్ర పరిశోధన సంస్థల సహకారంతో 25కు పైగా రీసెర్చి ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయని, 21 మంది పరిశోధకులకు పేటెంట్ హక్కులు లభించాయని తెలిపారు. గత ఏడాది ప్రవేశాలు పొందిన విద్యార్ధులకు 18 కోట్ల రూపాయలు మేరకు ప్రతిభ స్కాలర్‌షిప్‌లు అదించామన్నారు.

స్నాతకోత్సవంలో భాగంగా సంగీత, సాహిత్య రంగాలలో విశేష కృషిచేస్తున్న ఇద్దరు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లను అందించారు. ప్రపంచంలోనే అరుదైన సంగీత ప్రక్రియ ఈల పాట ద్వారా భారతీయ సంప్రదాయ సంగీత రీతులు కర్ణాటిక్, హిందుస్థాని శాస్త్రీయ కచేరీలతో పాటు సినిమా మరియు పాశ్చ్యాత్య సంగీత కచేరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న సుప్రసిద్ధ గాయకుడు కొమరవోలు శివప్రసాద్‌కు గీతం గౌరవ డాక్టరేట్ (డిలిట్)ను అలాగే కేరళ రాష్ట్రం నుంచి తెలుగు నేల పై అడుగు పెటి వివిధ సంస్థలలో ఉన్నత ఉద్యోగాలను నిర్వహిస్తు తెలుగు సాహిత్యాన్ని వివిధ భాషలలోకి సమర్ధంగా అనువాదం చేయడంలో కేంధ్ర సాహిత్య అకాడమి అవార్డు అందుకున్న డాక్టర్ ఎల్.ఆర్.స్వామికి గౌరవ డాక్టరేట్ (డిలిట్)ను స్నాతకోత్సవంలో అందజేశారు. స్పందనగా డాక్టర్ కె.శివప్రసాద్ మాట్లాడుతూ ఈల వేయడాన్ని తప్పుగా భావించే సమాజంలో ఈల పాట ద్వారా భారతీయ సంగీత రీతులపై ప్రపంచ వ్యాప్తంగా కచేరీలు చేయడానికి తన గురువుగా భావించే స్వర్గీయ మంగళం పల్లి బాల మురళీ కృష్ణ ప్రోత్సాహం కారణం అన్నారు. ఈ సందర్భంగా ఈలతో శాస్త్రీయ సంగీతం వినిపించి సభికులను ముగ్ధులను చేసారు. డాక్టర్ ఎల్.ఆర్.స్వామి మాట్లాడుతూ భారత దేశానికి అనువాదకుల అవసరం ఉందని వారు దేశ సంస్కృతిక రాయబారులని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, మళయాళం భాషల సాహిత్యాన్ని అనువదించడం తన ఆలోచన పరిధిని విస్తృత పరిచిందన్నారు. తనకు లభించిన గౌరవ డాక్టరేట్‌ను తన దివంగత సతీమణికి, విశాఖ ప్రజలకు అంకితమిస్తున్నట్లు తెలిపారు. గీతం స్నాతకోత్సవంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం కార్యదర్శి భరద్వాజ్, హంస కె.మోహది ప్రొ వైస్-ఛాన్సలర్‌లు ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, డాక్టర్ బి.గీతాంజలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్‌లు, డైరక్టర్లు సంప్రదాయంగా నిర్వహించిన స్నాతకోత్సవ నడకలో (అకడమిక్ ప్రొసెషన్) లో పాల్గొన్నారు.

విశాఖ ప్రాంగణం నుంచి 2021-22 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ, బిబిఎమ్, బికామ్ వంటి కోర్సులు పూర్తి చేసిన 3239 మంది పట్టభద్రులకు, స్నాతకోత్తర డిగ్రీలను, 72 మంది పరిశోధక విద్యార్ధులకు డాక్టరేట్‌లను (పిహెచ్‌డి), 35 మంది విద్యార్ధులకు









# మన భూమి అమృతం వంటిది, దీనిని కాపాడుకుందాం

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మన భూమి అమృతం వంటిది, దీనిని కాపాడుకుందామని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం ఆమె "అమృత భూమి" తెలుగు చలన చిత్రం పోస్టర్ ను విడుదల చేసిన తర్వాత విలేకరులతో మాట్లాడారు. ఈ చిత్రం మన భూమిని భవిష్యత్తు తరాల కోసం కాపాడడం కోసం చిత్రీకరించనున్నారు.

ఈ చిత్రంలో మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి, ఐఏఎస్ అధికారులు టి విజయ్ కుమార్, హరి జవహర్ లాల్ వంటి అధికారులు కూడా ఈ చిత్రంలో నటించడం జరిగింది. ప్రధానంగా విషతుల్య రసాయనాలతో పంటలు పండించడం, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలుగుతున్న నష్టం, మద్యపానం వల్ల జరుగుతున్న నష్టాలు కళ్ళకు కట్టినట్టుగా చిత్రీకరించారు అన్నారు. కాబట్టి ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలన్నారు. ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ప్రముఖ సినీనటుడు ప్రసాద్ బాబు తదితరులు నటించారు. ప్రధానంగా మన భూమిని, గాలిని, నీటిని భవిష్యత్తు తరాల కోసం ఆరోగ్యంగా ఉంచడం మన బాధ్యత అన్నారు. భూమి మీద సమస్త జీవరాశి ఆరోగ్యంగా జీవిస్తేనే మానవ మనుగడ సాధ్యం అన్నారు. ఈ చిత్రానికి పాటలు వంగపండు ప్రసాదరావు రచించరన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, సినిమా నిర్మాత జట్టు పారినాయుడు. ఆంధ్ర యూనివర్సిటీ విశ్రాంతి డైరెక్టర్ ఎం ప్రసాదరావు, శ్రీ వీరాంజనేయ డిస్ట్రిబ్యూటర్ కె శంకర్, వై సత్యసాయి బాబా, కలర్స్ హెల్త్ కేర్ రీజినల్ డైరెక్టర్ ఎల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం

## - 45వార్డు లో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె.కె రాజు



తాటిచెట్ల పాలెం (విజయభాను న్యూస్) : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వార్డు లక్ష్మి నారాయణ పురం.1 వాసు దేవానగర్, వైఎస్ఆర్ నగర్ ప్రాంతాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్ తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తూ.. అన్ని వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు ప్రజా సమస్యలను ప్రతి గడపగడపకి వెళ్లి తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటి మేయర్ కటుమూరి సతీష్, 45వార్డు అధ్యక్షులు పైడి రమణ, 14 వార్డ్ కార్పొరేట్ కఠారి అనిల్ కుమార్ రాజు, కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, కిరణ్ రాజు,హరి పట్నాయక్,నీలి రవి,రాజుయాదవ్, నేపాల్ శ్రీను, కె. సన్యాసప్పలనాయుడు, సన్నీ,పలిశెట్టి గణపతి నాయుడు, బాబురావు, కె. ప్రభాకరరావు, ఆదిలక్ష్మి, చిన్నారావు, జోగినాయుడు, కె మహేష్, శ్యామ్, సురేష్,యోగి, లక్ష్మణరావు, మరియు చిన్న, కృపా, సునీల్,షేక్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com